మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

సోమవారం 10 జూన్ 2024 పేజీలు 8

## జూరాలలకు పెరిగిన ప్రవాహం

**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్ న్యూస్ :** గత మూడు రోజులుగా వర్షాలు కురుస్తుండడంతో జూరాల ప్రాజెక్టులోకి ప్రవాహం పెరిగినట్లు ప్రాజెక్టు అధికారులు తెలిపారు. ప్రస్తుతం 3,300 క్యూసెక్కుల నీరు వచ్చి చేరింది. జలాశయంలో నీటి నిల్వ శాతం 1.637 టీయంసిలకు చేరింది. వరుదలు మరో రెండు రోజుల పాటు కొనసాగే అవకాశం ఉండడంతో కర్ణాటకలోని నారాయణపూర్ డ్యాంలోకి 12500 క్యూసెక్కుల నీరు చేరింది. అదేవిధంగా అలుమట్టికి 2500 క్యూసెక్కుల ప్రవాహం చేరుతున్నట్లు జూరాలా ప్రాజెక్టు అధికారులు తెలిపారు. ఇప్పుడు ఇప్పుడే వర్షాకాలం మొదలౌతుండడంతో ఎగువ ప్రాంతంలోని మహారాష్ట్ర, కర్ణాటకల నుండి పెద్ద ఎత్తున జూరాలా జలాశయంలో నీటి ప్రవాహం పెరిగే అవకాశం ఉందని వారు పెర్కొన్నారు. అయితే ముందు జాగ్రత్త చర్యగా జూరాల వద్ద ఇంజనీర్లు పర్యాటకులను, మత్స్యకారులను, రైతులను అప్రమత్తం చేసే పనిలో నిమగ్నమైయ్యారు.



# ఆశే... నిరాశే...



- కేంద్ర క్యాబినేట్‌ల్లో బెర్తు దక్కని పాలమూరు
- డికె అరుణకు పదవిపై తీవ్ర చర్చ
- జోష్ నింపిన మోడీ ప్రమాణోత్సవం



**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్ న్యూస్ :** ముచ్చటగా మూడోసారి కేంద్రంలో అధికారంలోకి వచ్చిన నరేంద్రమోడీ ప్రభుత్వం ఆదివారం రాత్రి ప్రమాణస్వీకారం చేసింది. ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో ప్రధానమంత్రిగా నరేంద్రమోడీ, పదవి ప్రమాణస్వీకారం చేశారు. యన్‌డిఏ కూటమి పక్షాలతో కలిసి పియంగా ప్రమాణం చేయడంతో పాటు ఆయన మరికొంతమంది కేంద్ర మంత్రులతో ప్రమాణస్వీకారం చేయించారు. కేంద్రమంత్రుల కెటాయింపులో తెలంగాణ రాష్ట్రానికి రెండు క్యాబినేట్ పదవులు దక్కడంతో రాష్ట్ర బిజెపిలో సందడి నెలకొంది. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు జి. కిషన్ రెడ్డితో పాటు మాజీ అధ్యక్షుడు బండి సంజయ్‌కు క్యాబినేట్ మంత్రి పదవులు దక్కడంతో రాష్ట్రవ్యాప్తంగా బిజెపి నేతలు సంబరాల్లో మునిగారు. అయితే మరో కేంద్ర మంత్రి పదవి ఈ ప్రాంతానికి వస్తుందని తీవ్ర చర్చ జరిగింది. ముఖ్యంగా సిఎం రేవంత్‌రెడ్డి సొంత జిల్లా నుండి ఎంపిగా గెలుపొందిన బిజెపి జాతీయ ఉపాధ్యాక్షురాలు డికె అరుణకు కేంద్రమంత్రి పదవి ఇస్తారు అని ఇటు బిజెపి నాయకులు, అటు అరుణ అనుచరులు, బంధువులు ఎంతో ఆశలు పెట్టుకున్నారు. బిసి, రెడ్డి సామాజిక వర్గాల నుండి చెరో మంత్రి పదవి కట్టపెట్టడంతో డికె అరుణకు నిరాశే మిగిలినట్లు అయింది. రెండవ దఫా విస్తరణలో పదవి ఖాయం అని డికె అరుణ మద్దతుదారులు గట్టి నమ్మకంతో ఉన్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలో బిజెపి ఎంపి గెలవడం ఒక ఎత్తు అయితే కేంద్రమంత్రి పదవి వస్తుందని పుకార్లు పుట్టించడం మరోఎత్తులా కనిపిస్తుంది. తాను ఎంపిగా గెలిచిన సందర్భంలో మీడియాతో అరుణ మాట్లాడుతూ కేంద్ర మంత్రి పదవి కోసం తాను ఎలాంటి లాబింగ్ చేయనని స్పష్టం చేశారు. అయితే ఢిలీలోనే మఖాం వేసి మంత్రి పదవికోసం తీవ్రంగా ప్రయత్నించినట్లు జిల్లా ప్రజలు గుసగుసలాడుకున్నారు. మరోప్రక్క పార్టీ నాయకులు, కార్యకర్తలు కూడా డికె అరుణకు మంత్రి పదవి వస్తుందని ప్రచారం జరగడంతో సంబరాల్లో మునిగాయి. ఇదిలా ఉండగా కేంద్రంలో మరోసారి బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా కమలనాథుల్లో హర్షం వ్యక్తం అవుతుంది. ప్రధాని నరేంద్రమోడీ ప్రమాణస్వీకారం చేసిన వెంటనే ఇక్కడి కార్యకర్తలు మంచి జోష్‌మీద ఉండి సంబరాల్లో మునిగారు. అదేవిధంగా మోడీ ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భాన్ని పురస్కరించుకుని మహబూబ్‌నగర్‌లో బిజెపి నాయకులు, ఎంపి డికె అరుణ మద్దతుదారులు పెద్దఎత్తున ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. నారాయణపేట, మక్తల్, మహబూబ్‌నగర్, దేవరకద్ర, జడ్చర్ల, కల్వకుర్తి, షాద్‌నగర్, గద్వాల నియోజకవర్గాల నుండి పలువురు బిజెపి నాయకులు ఢిల్లీవెళ్ళి మోడీ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమాన్ని తిలికించినట్లు తెలుస్తుంది. బిజెపి క్యాడర్ ఎక్కువగా ఉన్నా జిల్లాల నుండి సీనియర్లు సైతం ముందుగానే ఢిల్లీకి వెళ్ళి గెలుపొందిన అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

## జిల్లాలో గ్రూప్ - 1 పరీక్షలు ప్రశాంతం

### - జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్

**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్ :** జిల్లా వ్యాప్తంగా ఉన్న 14 పరీక్ష కేంద్రాల్లో గ్రూప్ - 1 ప్రిలిమ్స్ పరీక్షను ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించడం జరిగిందని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ తెలిపారు. ఆదివారం గద్వాలలోని ప్రభుత్వ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలల కేంద్రాల్లో గ్రూప్ - 1 ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహణను అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) అపూర్వ చౌహాన్ తో కలిసి పరిశీలించారు. పరీక్ష కేంద్రాల్లో ఎంత మంది అభ్యర్థులు హాజరైనారు, గైర్హాజరు ఆయన వారి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. వారి ప్రశ్నాపత్రాల బుక్ లెట్స్, ఓఎంఆర్ షీట్స్ ను నిబంధనల ప్రకారం జాగ్రత్తగా సీల్ చేయాలన్నారు. పరీక్ష ప్రారంభానికి ముందే బయోమెట్రిక్ హాజరును పక్కాగా తీసుకున్నారో లేదోనని అడిగారు. ఏ ఒక్క అభ్యర్థి సెల్ ఫోన్స్, ఎలక్ట్రానిక్ వస్తువులు పరీక్ష హాల్లోకి తీసుకెళ్లకుండా పక్కాగా తనిఖీ చేసినట్లు అక్కడి అధికారులు కలెక్టర్ కు తెలిపారు. మిగిలిన ప్రశ్నాపత్రాలు, ఓఎంఆర్ షీట్స్, జవాబు పత్రాలను నిబంధనల ప్రకారం నిర్దేశించిన పెట్టెలలో సీల్ చేయాలని, రూట్ అధికారుల పర్యవేక్షణలో ప్రత్యేక వాహనంలో టీజీపీఎస్సీకి పంపనున్నట్లు పరీక్షల జిల్లా సమన్వయకర్త రామ్మోహన్ వివరించారు. మొత్తం 5234 మంది జిల్లాలో పరీక్ష రాయవలసి ఉండగా 4200 మంది పరీక్షలకు హాజరయ్యారని, 1034 మంది గైర్హాజరయ్యారని ఆయన పేర్కొన్నారు. ప్రతి పరీక్షా కేంద్రంలో డిపార్ట్మెంట్ అధికారితో పాటు అబ్జర్వర్లు విధులు నిర్వహించారన్నారు. నలుగురు ఫ్లయింగ్ స్క్వాడ్స్, ముగ్గురు రూట్ అధికారులు, 51 మంది ఇతర అధికారులు పరీక్షలు సజావుగా జరిగేందుకు తమ బాధ్యతలు నిర్వర్తించినట్లు చెప్పారు.



## జోరందుకున్న వ్యవసాయ పనులు

# బిజీబిజీగా రైతాంగం





**ధన్వాడ మేజర్ న్యూస్ :** ధన్వాడ మండల కేంద్రంలో రోహిణి కార్తె ఆరంభం నుంచి ఖరీఫ్ సీజన్ ప్రారంభంమైనా సరైన సమయంలో వర్షాలు పడడంతో రైతంగం వ్యవసాయ పనులతో ముందుకు సాగడం జరుగుతుంది. గత రెండు మూడు రోజుల నుంచి వర్షాలు పడడంతో రైతుల్లో ఆనందం వెల్లివిరిసింది రైతులు తమ వ్యవసాయ పొలంలో బిజీబిజీగా కనిపించారు. కొంతమంది రైతులు ఇప్పటికే సిద్ధం చేసుకున్న దుక్కులతో పత్తి విత్తనాలు పెట్టడం జరిగింది మరి కొంతమంది రైతులు దుక్కులతో విత్త దానికి అచ్చులతో వేసుకొని మరి కొంతమంది రైతులు దుక్కులు సిద్ధం చేసుకుంటున్నారు. ఎక్కడ చూసినా రైతులు వ్యవసాయ పొలాల్లోనే కనిపిస్తున్నారు నిన్న మొన్నటి వరకు పత్తి విత్తనాలు కావాలా వద్ద అని సందేహం లో ఉన్న రైతులు ఒక్కసారిగా వర్షాలు కురవడంతో విత్తనాలు దుకణాల బాట పట్టారు. ఇప్పటినుంచి రైతులకు వారి పంట పొలాల అవసరాలకు కూలీల అవసరం పడటంతో కూలీలకు రోజుకు 500 నుండి 800 వరకు ఇవ్వాలని అంటున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## నేటి నుండి యధావిధిగా ప్రజావాణి

### - జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం తిరిగి జూన్, 10 వ తేదీ (సోమవారం) నుండి నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ నేడు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో పార్లమెంటు ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున గత కొన్ని వారాలుగా ప్రజావాణి కార్యక్రమం తాత్కాలికంగా రద్దు చేయడం జరిగినందున, తిరిగి యధా విధంగా ఈరోజు సోమవారం నుండి ఉదయం 10:30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజలందరూ ఇట్టి కార్యక్రమంలో పాల్గొని తమ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు అందరు సకాలంలో పాల్గొని ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు.

## విద్యార్థులకు సకాలంలో పాఠ్యపుస్తకాలు సరఫరా చేయాలి,

**పదర, మేజర్ న్యూస్ :** ఈనెల 12 న పాఠశాలలో ప్రారంభమవుతున్నందున విద్యార్థులకు సకాలంలో పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు, అదేవిధంగా ఏకరూప దుస్తులతో పాటు నోటుబుక్కులు కూడా పంపిణీ చేయాలని కోరుతున్నారు, ప్రతి విద్యా సంవత్సరం పాఠశాలలు ప్రారంభించిన అనంతరం నెల రెండు నెలలకు పంపిణీ చేస్తున్నారని వాటిని దృష్టిలో పెట్టుకొని 2024, 25 విద్యా సంవత్సరంలో పాఠ్య పుస్తకాలు సకాలంలో పంపిణీ చేయాలని అంటున్నారు, అదేవిధంగా విద్యార్థులకు తరగతికి తగ్గ సామర్థ్యాలతో నాణ్యమైన విద్య అందే విధంగా అవసరమైన చర్యలు తీసుకుని విద్యాభివృద్ధికి తోడ్పడాలని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

## కుటుంబ సభ్యులను ఓదార్చిన జూపల్లి....



**వీపనగండ్ల. మేజర్ న్యూస్:** కాంగ్రెస్ మండల సీనియర్ నాయకులు రావుల నారాయణరెడ్డి మాతృమూర్తి రావుల బాలమ్మ ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందింది. ఆదివారం రావుల బాలమ్మ దశదిన కార్యక్రమం స్వగ్రామం వల్లభపురంలో జరుగగా ముఖ్య అతిథిగా రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా బాలమ్మ చిత్రపటానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. కార్యక్రమంలో మండల. గ్రామస్తాయి నాయకులు పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి





**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** శ్రీరంగాపూర్ మండలం నాగసానిపల్లి గ్రామానికి చెందిన భీరం రాజశేఖర్ రెడ్డి వారి కూతుర్ల పుట్టు చీర కార్యక్రమం పెబ్బేరు మండలంలోని వల్లపు రెడ్డి రామ్ రెడ్డి ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. పుట్టు చీర కార్యక్రమానికి వనపర్తి ఎమ్మెల్యే ఆహ్వానించగా, ఆహ్వా నాన్ని మన్నించి ఆయన పుట్టు చీర కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. అలాగే తాంబూలాని స్వీకరించారు. ఆయన వెంట వనపర్తి ఎంపీపీ కిచ్చా రెడ్డి, పెద్దమందడి ఎంపీపీ రఘుప్రసాద్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడు, వెంకటేష్ సాగర్, సురేందర్ గౌడు, రంజిత్, శ్రీహరి రాజు, ఆశన్న ,పరశురా%శీ%, గోవిందు, వడ్డే కురుమన్న, బాలబ్రహ్మం ఈ కురుమన్న, తదితరులు పాల్గొన్నారు. ఉమ్మడి మండలాల కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు,ఉద్యమకారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష

### - జిల్లా కలెక్టర్,ఎస్పీ స్వయంగా పర్యవేక్షణ





**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్, జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ లు జిల్లాలోని పలు సెంటర్లను స్వయంగా సందర్శించి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఉదయ్ కుమార్ మాట్లాడుతూ.... జిల్లాలోని గ్రూప్ -1 ప్రిలిమినరీ పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట భద్రతా ఏర్పాటు చేసామని పరీక్ష కేంద్రాల వద్ద ఇన్స్పెక్టర్ స్థాయి అధికారి , రూట్ లలో ఎస్.ఐ స్థాయి అధికారిని నియమించమని అన్నారు. జిల్లాలో గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్షలు రాసే విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో 18 కేంద్రాల్లో 5221 మంది అభ్యర్థులకు గాను 4184 మంది అభ్యర్థులు హాజర య్యారు. నేటి పరీక్షకు 1037 మంది గైర్ హాజరయ్యారని, తెలిపారు. 2657 మంది పురుష అభ్యర్థులు, 1527 మంది మహిళల అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారు. 621 మంది పురుష అభ్యర్థులు, 416 మంది మహిళా అభ్యర్థులు నేటి గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్షకు గైరహాజరయ్యారు. అయితే ఉదయం 10.00 గంటలకు ప్రారంభమైన ఈ పరీక్షకు గాను అభ్యర్థులు అధికారుల సూచనల మేరకు 9.00 గంటలకే పరీక్ష కేంద్రంలోకి హాజరయ్యారు. ముఖ్యంగా బయోమెట్రిక్ హాజరు నిబంధన అమల్లో ఉండడంతో అభ్యర్థులు సకాలంలో కేంద్రాలకు చేరుకున్నారు. దీంతో జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ నాగర్ కర్నూల్ పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల పాలెం శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలోని కేంద్రాల ను పరిశీలించారు. విద్యార్థుల హాజరు, ఓఎంఆర్ షీట్ల పంపిణీ, తదితర సౌకర్యాల ను పరిశీలించారు. నాగర్ కర్నూల్ డీఎస్పీ శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

# జిల్లా కేంద్రంలో బిజెపి సంబరాలు



నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ : నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో బస్టాండ్ కూడలి లో సాయంత్రం 6 గంటలకు నరేంద్ర మోడీ మూడవసారి ప్రధానమంత్రి అయినా శుభ సందర్భంగా బిజెపి నాయకులు కార్యకర్తలు టపాకాయలు పేల్చి స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ ముచ్చటగా మూడోసారి నరేంద్ర మోడీ ప్రధాని కావడం చాలా సంతోషకరమని అన్నారు. మోడీ ప్రధాని అయిన తర్వాత దేశంలో ఎన్నో సంస్కరణలు జరిగాయని, ఇకముందు కూడా ఎన్నో సంస్కరణలు జరుగుతాయని తెలిపారు. మోడీ ప్రధాని అయిన తర్వాత భారతదేశం ప్రపంచ స్థాయిలో ఎంతో పేరు పఖ్యాతలు పొందడం జరిగిందని, రాబోయే రోజుల్లో ఇంకా ఉన్నతంగా భారతదేశం అభివృద్ధి సాధించడం జరుగుతుందని అది కేవలం మోడీ వలననే సాధ్యమవుతుందని అన్నారు. తెలంగాణలో బిజెపి 8 సీట్లు సాధించడంతోపాటు ఓటు బ్యాంకు ను ఘననీయంగా పెంచుకోవడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు ఎలిమే రాము ప్రధాన కార్యదర్శి ప్రమోద్ కుమార్, మల్లేష్,జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి రాజేశ్వర్ రెడ్డి రెడ్డి, జిల్లా ఆఫీస్ సెక్రటరీ సి. చందు, సీనియర్ నాయకులు రామచంద్ర రెడ్డి యాదగిరిరావు,టౌన్ ఉపాధ్యక్షులు పర్వతాలు, బీజేవైఎం అధ్యక్షులు సుధీర్ చందు, సోషల్ మీడియా కన్వీనర్ బొట్టు శీను తాడూరు మండల ప్రధాన కార్యదర్శి సుదర్శన్, సోషల్ మీడియా జిల్లా వెంకటేష్ అధ్యక్షులు బాలరాజు తిరుపతిరెడ్డి, గణేష్ నితీష్, రమేష్, చంద్రశేఖర్,పరశురాములు లక్ష్మయ్య, మొదలకు వారు పాల్గొనడం జరిగింది.

## ఉపాధి హామీ పథకం పై రాష్ట్ర సదస్సును విజయవంతం చేయండి

### - వ్యకాసం జిల్లా ఉపాధ్యక్షుడు బాలస్వామి.



**చారకొండ, మేజర్ న్యూస్ :** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలు- సవాలు అనే అంశంపై సోమవారం హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బాలస్వామి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో వలసలను నివారించేందుకు ఉపాధి హామీ చట్టాన్ని తీసుకొస్తే కేంద్ర ప్రభుత్వం ఆ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్రలు చేస్తుందన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేస్తే మళ్లీ ప్రజలు వలసలు వెళ్లే పరిస్థితి ఏర్పడుతుందన్నారు . ఉపాధి హామీ చట్టం పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు . రాష్ట్ర సదస్సుకు రాజ్యసభ సభ్యుడు శివ దాసన్ , పంచాయత్ రాజ్ శాఖ మంత్రివర్యులు సీతక్క, అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి. వెంకట్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు జి. నాగయ్య ,ఆర్ . వెంకట్రాములు హాజరవుతున్నట్లు చెప్పారు. రాష్ట్ర సదస్సుకు మండలంలోని ఉపాధి కూలీలు, మేట్లు పెద్ద ఎత్తున తరలిరావాలని ఆయన కోరారు.

## కోట్ర గ్రామంలో మూడు ఇళ్లలో చోరీ..



**వెల్దండ :** మండల పరిధిలోని కోట్ర గ్రామంలో ఆదివారం కోళ్ల ఫారాల వద్ద అర్ధరాత్రి తాళాలు వేసిన. ఇండ్లకు ఇతర ఊర్లకు వెళ్లిన. ఇండ్లను లక్ష్యంగా చేసుకొని మూడు ఇండ్లలో దొంగలు చోరీలకు పాల్పడ్డారు. ఇంటికి తాళం వేసి ఊరికి వెళ్లిన అందుగుల బాలచంద్రమా. ఇంట్లో .7500 నగదు. రెండు తులాల బంగారం. 10 తులాల వెండి ఎత్తుకెళ్లారు. మరో ఇద్దరు ఇండ్లలో బీరువ ధ్వంసం చేశారు. ఇండ్లలోని సామాన్లు చిందరవందరదా చేసి దొంగతనాలకు పాల్పడ్డారు. బాధితుల ఫిర్యాదు మేరకు స్థానిక ఎస్సై రవి. సిబ్బందితో ఆధ్వర్యంలో ఘటనా స్థలానికి చేరుకొని చోరీ జరిగిన ఇండ్లను పరిశీలించారు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ తెలిపారు. వరుస దొంగతనాలు జరుగుతుండడంతో గ్రామస్తులు బెంబేలు తెస్తున్నారు ఇప్పటికైనా పోలీసులు దొంగల్ని పట్టుకొని శిక్షించాలని వారు అన్నారు.

## విద్యార్థులకు నోట్ బుక్స్ పెన్నులు పంపిణీ



**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కారుకొండ ఉమ్మడి గ్రామ పంచాయతీ సమీపంలో ఉన్న శ్యామగడ్డ తండాలో దశరథ్, నరేందర్ సేవాభయా యువజన సంఘ%శీ% ఆధ్వర్యంలో స్కూల్ లో చదువుతున్న పేద విద్యార్థులకు నోట్స్ బుక్స్ పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత చదువులు చదివి గొప్ప ప్రయోజకులు కావాలని, శ్యామాగడ్డ తండా (కారుకొండ) కి మంచి పేరు తీసుకురావాలని కోరారు,ఈ కార్యక్రమంలో సేవాలాల్ సంఘం సభ్యులు తాండ వాసులు రెడ్యానాయక్,లక్ష్మణ్,రాములు ,పెద్ద గోపాల్, దశరథ్, నరేందర్,రఘునాథ్, చిన్నగోపాల్,హిరు నాయక్ తాండ వాసులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలి

● వ్యాధులు ప్రబలకుండా గ్రామాల్లో ముందస్తు చర్యలు చేపట్టాలి ● ప్రత్యేక అధికారి,తహసీల్దార్ మురళీధర్

కుల్కచర్ల,మేజర్‌న్యూస్(జూన్09): వానాకా లంలో సీజనల్ వ్యాధులతో ప్రజలకు ము ప్పు ఉందని అధికారులు, వైద్య సిబ్బంది సీజన్ వ్యాధుల అడ్డుకట్టకు ముందస్తు చర్యలు తీసుకోవాలని ప్రత్యేక అధికారి, తహసీల్దార్ మురళీధర్ పేర్కొన్నారు. కురుస్తున్న వర్షాల పట్ల ప్రజలందరు అప్రమత్తంగా ఉండాలని పలు గ్రామాల్లో ఆయన పర్యటించి వర్షాకాలంలో పిడుగు పాటుతో జరిగే తీవ్ర పరిణామాలపై ముఖ్య ంగా మూగజీవాలు,పశువులు చెట్ల కింద కట్టి వేయకుండా సురక్షిత ప్రాంతంలో ఉంచుకోవాలని ప్రజలకు తెలియ పరిచారు. ముఖ్యంగా ప్రజలందరూ సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని



అందుకు అధికారులు గ్రామపంచాయతీ కార్యదర్శులు వైద్య సిబ్బంది గ్రామాల్లో మలేరియా, చికెన్ గున్యా,డెంగ్యూ దోమలతో వచ్చే రోగాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.వేసవికాలం ముగిసి వర్షాకాలం ప్రారంభమైనందున సీజన్ మారడంతో ప్రజలకు జ్వరాలు రావడంతో పాటు డెంగ్యూ,మలేరియా చికెన్ గున్యాలాంటి వ్యాధులు ప్రబలకుండా అధికార యంత్రాంగం కలిసికట్టుగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టిన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి

## నియోజకవర్గ కన్వీనర్ వడ్ల నందు

ధారూర్, మేజర్ న్యూస్ (జూన్ 09): తెలంగాణ ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టిన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అని బిజెపి పార్టీ నియోజకవర్గ కన్వీనర్ వడ్ల నందు అన్నారు.ఆరు గ్యారెంటీ లు అమలయ్యేంతవరకూ ప్రజల తరఫున పోరాడుతామన్నారు.ఆదివారం మండల కేంద్రంలోని స్టార్ ఫంక్షన్ హాల్ లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూగెలుపు స్ఫూర్తితో చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి సహకారంతో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపీపీ, జడ్పిటిసి,సర్పంచులు, ఎంపీటీసీల స్థానాలన్నిటినీ కైవసం చేసుకుంటామన్నారు. దశాబ్దాలుగా అనేక సమస్యలను ఎదుర్కొంటూ పార్టీ అధికారంలో లేకున్నా బిజెపి జెండా మోసిన సీనియర్ నాయకుల కల ఈనాటికి సహకారమైందని వారితో మమేకమై వారి సలహాలు సూచనలతో పార్టీని పటిష్ట పరుస్తూ ప్రతి ఎన్నికల్లో మా సత్తా చాటుతూ మరెన్నో విజయాలు సాధిస్తామన్నారు. భారత ప్రధాని 3.0 నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతదేశ శాంతి భద్రతలు వర్ధిల్లుతూ అన్ని రంగాల్లో అభివృద్ధిలో ముందుకు సాగుతామని రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న వడ్ల నందు

అధికారంలోకి రావడం ఖాయమన్నారు. తెలంగాణ రాష్ట్రం నుండి కేంద్ర మంత్రివర్గంలో చోటు దక్కించుకున్న కిషన్ రెడ్డి, బండి సంజయ్ లకు శుభాకాంక్షలు తెలియజేస్తూ మండలం నుండి మెజార్టీ సాధించినందుకు స్వీట్లు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు పాండు గౌడ్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ రాజు నాయక్, మండల అధ్యక్షుడు రమేష్,అంజయ్య, మండల ఇన్చార్జి వివేకానంద రెడ్డి, సీనియర్ నాయకులు వెంకటయ్య, బాబయ్య, యాదగిరి ,పరమేష్, వెంకటయ్య, సాయి గౌడ్, మహేష్, రాఘవేందర్ గౌడ్, శివ,తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సంక్షేమమే 'ఎస్‌టీయు' ధ్యేయం

## వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు వేణుగోపాల్

కొడంగల్, మేజర్ న్యూస్ (జూన్ 9): ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఎస్‌టీయు నిరంతరం పోరాడుతుందని సంఘం వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు వేణుగోపాల్ అన్నారు. ఎస్టీయూ 78వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం కొడంగల్‌లో సంఘం నాయకులతో కలిసి జెండా ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలపై గతంలో ఎన్నో జీవోలు తెచ్చిన ఘనత ఎస్‌టీయుకే దక్కుతుందన్నారు. ఇక ముందు కూడా సమస్యల సాధన కోసం నిర్విరామంగా పని చేస్తుందన్నారు. ప్రతీ పాఠశాలలో పాఠశాలల ప్రారంభం నాటికి స్కావెంజర్ల నియామకం, పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఏలను వెంటనే ప్రకటించాలన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సీపీఎస్ విధానాన్ని రద్దు చేస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత విద్యుత్ సౌకర్యాన్ని కల్పించాలన్నారు. పీఆర్సీ నివేదికను అమలు చేయాలని, అన్నీ రకాల పెండింగ్ బిల్లులను వారం రోజుల్లో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. మాడల్ స్కూల్ ఉపాధ్యాయుల



కార్యవర్గ సమావేశంలో మాట్లాడుతున్న ఎస్‌టీయు జిల్లా అధ్యక్షుడు వేణుగోపాల్

బదిలీలను చేపడుతూ కేజీబీవీ, సమగ్ర శిక్షలో పని చేస్తున్న ఉద్యోగులకు ఎంటిఎస్‌ను ప్రకటించాలన్నారు. ప్రస్తుతం జరుగుతున్న బదిలీలు, పదోన్నతుల్లో అందరికి న్యాయం జరిగేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ.షఫీ, రాష్ట్ర ఆర్థిక కార్యవర్గ సభ్యుడు పవన్‌కుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు దయాకర్, ఆశప్ప, గోపాల్, కణచారి, లక్ష్మీనారాయణ, అంజిలయ్య, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

# తమ భూమిపై చైర్మన్ బ్లాక్ మెయిల్ రాజకీయాలు మానుకోవాలి – పోలగోని రాజేందర్ గౌడ్

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(జూన్ 09) : పోచారం మున్సిపాలిటీ పరిధి యంనంపేట్ శ్రీ వెంకటేశ్వర నగర్ కాలనీ ఓపెన్ స్పేస్ వివాదంలో మున్సిపాలిటీ చైర్మన్ కొండల్ రెడ్డి బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేస్తున్నారని పోలగోని రాజేందర్ గౌడ్ ఆరోపించారు. ఆదివారం నాయకులు వినయ్, శ్రీకాంత్ రెడ్డి, పోలగోని శ్రీకాంత్‌లతో కలసి విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ యంనంపేట్ పరిధిలోని సర్వే నంబర్ 138/1లో 2.27 గుంటల భూమిని 2020లో సయ్యద్ ముజఫర్ సుల్తానా నుంచి రిజిస్ట్రేషన్ నంబర్ 3803/2020తో కొనుగోలు చేశామని తెలిపారు. తదనంతరం కొవిడ్ రావడంతో ఇట్టి భూమిని స్వాదీనం చేసుకోలేక పోయామని, ఇట్టి భూమిలో మున్సిపాలిటీ వారు చెత్త వేసి డంపింగ్ యార్డుగా మారాచరని పేర్కొన్నారు. ఇట్టి స్థలం మాది దీనిలోనుండి చెత్త తొలిగించండి అని చైర్మన్ సంప్రదిస్తే 2 కోట్లు ఇవ్వాలని లేదా షేర్ ఇవ్వాలని డిమాండ్ చేశారని ఆరోపించారు. అంతే కాకుండా తమ భూమి చుట్ట మున్సిపాలిటీ నిధులతో ఫెన్సింగ్ వేసి అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని తెలిపారు. మా భూమి వివాదంలో రాజీ కుదర్చడానికి స్థానిక బీఆర్ఎస్ నాయకులు కాశయ్య 50లక్షలు డిమాండ్ చేయగా శ్రీశైలం 200 గజాల స్థలం ఇవ్వాలని డిమాండ్ చేశారని



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న రాజేందర్ గౌడ్.

ఆరోపించారు. హైకోర్టు ఉత్తర్వులు వచ్చిన తర్వాతనే మా భూమిని మేము స్వాదీనం చేసుకున్నామని, చైర్మన్ ఉద్దేశ పూర్వకంగ తమపై తప్పుడు కేసులు పెట్టించారని, అంతే కాకుండా తనను అరెస్టుచేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని మీడియా ద్వారా దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. న్యాయ బద్దంగా తనకు అన్ని హక్కులు ఉన్నాయని, దీనిపై న్యాయ పోరాటం చేస్తానని తెలిపారు.

# గ్రూప్–1 పరీక్ష రాసి వెళ్తూ రోడ్డు ప్రమాదం

## ప్రమాదంలో అభ్యర్థి, పంచాయతీ కార్యదర్శి సుమిత్రా బాయి మృతి

ధారూర్,మేజర్ న్యూస్ (జూన్ 09): గొడుగు గాలి ఓ గిరిజన మహిళ పంచాయతీ కార్యదర్శి ప్రాణాన్ని బలి తీసుకుంది. గ్రూప్–1 ప్రిలిమినరీ పరీక్ష రాసి తిరిగి వెళ్తున్న అభ్యర్థి రోడ్డు ప్రమాదంలో మృతిచెందింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం మధ్యాహ్నం 03:00 గంటల సమయంలో యాలాల మండల పరిధిలోని అచ్యుతాపురం గ్రామానికి పంచాయతీ సెక్రటరీగా విధులు



నిర్వహిస్తున్న బొంరాస్ పేట్ మండలానికి చెందిన వర్త్య సుమిత్ర బాయి(32) బర్త నెహ్రూ నాయక్, వికారాబాద్ జిల్లా కేంద్రంలో గ్రూప్–1 పరీక్ష రాసి తిరిగి తాండూర్ కు ఆమె భర్త తో ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా గాలి బలంగా వీయడంతో గొడుగుతో పాటు సుమిత్రాబాయి బైకుపై నుంచి కిందపడిపోయింది. ఈ క్రమంలో ఆమె తలకు తీవ్రగాయాలయ్యాయి. స్థానికుల సహాయంతో ఆమెను తాండూర్ లోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.జిల్లా ఆసుపత్రిలో ఆమె చికిత్స పొందుతూ మృతి చెందినట్లు బందువులు,ఎస్ఐ వేణుగోపాల్ గౌడ్ తెలిపారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజావాణి

## ప్రతి సోమవారం పీర్జాదిగూడ కార్పొరేషన్ కార్యాలయంలో ప్రజావాణి కార్పొరేటర్ బైటింటి శారదా ఈశ్వర్ రెడ్డి



3 వ డివిజన్ పరిధిలోని రోడ్డు మరమత్తు పనులను పరిశీలిస్తున్న కార్పోరేటర్ బైటింటి శారదా ఈశ్వర్ రెడ్డి

మేడిపల్లి మేజర్ న్యూస్ (జూన్ 09): ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసమే ప్రజావాణి పునః ప్రారంభం కానుందని పీర్జాదిగూడ కార్పొరేషన్ 3 వ డివిజన్ కార్పొరేటర్ బైటింటి శారదా ఈశ్వర్ రెడ్డి అన్నారు. ఈ మేరకు ఆదివారం డివిజన్ పరిధిలోని 50 ఫీట్ ప్రధాన రోడ్డు లో జరుగుతున్న మరమ్మత్తు పనులను పరిశీలించి ప్రజలకు ఎలాంటి సమస్యలు ఎదురవకుండా పనులను పూర్తి చేయాలని కాంట్రాక్టర్ కి సూచించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారం దృష్ట్యా ప్రతి సోమవారం పీర్జాదిగూడ కార్పొరేషన్ కార్యాలయంలో ప్రజావాణిని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ప్రజలు తమ సమస్యలను నేరుగా ఆర్జీల ద్వారా అధికారులకు అందజేసే సదా అవకాశాన్ని ప్రజా ప్రభుత్వం కల్పిస్తుందని,ఈ అవకాశాన్ని పీర్జాదిగూడ కార్పొరేషన్ ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.

# కంప్యూటర్ పరిజ్ఞానం పెంచుకోవాలి



పరీక్షకు హాజరైన విద్యార్థులతో నిర్వాహకులు

కొడంగల్, మేజర్ న్యూస్ (జూన్ 9): నేటి సమాజంలో విద్యార్థులు కంప్యూటర్ పరిజ్ఞానాన్ని పెంచుకోవాలని స్థానిక వీబీఆర్ కంప్యూటర్ శిక్షణ కేంద్రం నిర్వాహకుడు వీ.భీమరాజ్ అన్నారు. కంప్యూటర్ విద్య గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఎంతో దోహదపడుతుందన్నారు. వేసవిలో కంప్యూటర్ శిక్షణ పొందిన విద్యార్థులకు ఆదివారం క్రిష్ణవేణి పాఠశాలలో పరీక్ష నిర్వహించారు. పీజీడీసీఏ, డీసీఏ కంప్యూటర్ శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులు పరీక్షకు హాజరై రాశారు. ఈ కార్యక్రమంలో పరీక్ష నిర్వాహకులు ప్రభాకర్, మాసాని వెంకటయ్య, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## మల్లన్న గెలుపు పట్ల హర్షం వ్యక్తం చేసిన రామ్ నాయక్



**కోయిల్ కొండ మేజర్ న్యూస్:** వరంగల్ , ఖమ్మం ,నల్గొండ పట్టభద్రుల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న గెలుపు పట్ల తెలంగాణ రాష్ట్ర తీన్మార్ మల్లన్న టీం నెంబర్ రాము నాయక్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించి ఆదుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తుందని తెలిపారు. అదేవిధంగా పట్టభద్రులంతా తీన్మార్ మల్లన్న పై నమ్మకం వుంచి ఓటు వేసి మెజార్టీతో గెలిపించినందుకు పట్టభద్రులకు ధన్యవాదాలు తెలిపారు.

## బెస్ట్ అవైలబుల్ పాఠశాలల్లో ప్రవేశాలకు 11న లక్కీ డిప్

**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** బెస్ట్ అవైలబుల్ పాఠశాలల్లో చేరేందుకు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులను ఈ నెల 11న ఉదయం 10:30 గంటలకు ఐడిఓసి సమావేశపు మందిరంలో జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ లక్కీ డిప్ ద్వారా ఎంపిక చేయనున్నట్లు జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారిని శ్వేతా ప్రియదర్శిని ఒక ప్రకటనలో తెలిపారు. 2024-25 విద్యా సంవత్సరం కుగాను ఒకటవ తరగతి (నాన్ రెసిడెన్షియల్) 57 సీట్లు, ఐదవ తరగతి (రెసిడెన్షియల్) 59 సీట్లు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులందరూ తప్పక హాజరు కావాలని ఆమె పేర్కొన్నారు.

## బాధిత కుటుంబానికి గౌడ సంఘం ఆధ్వర్యంలో ఆర్థిక సాయం



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కుర్మిద్ద గ్రామానికి చెందిన లాల్ కోట మణెమ్మ ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న కల్వకుర్తి తాలూకా గౌడ సంఘం నాయకులు ఆదివారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు, అనంతరం మృతురాలి భర్త యాదయ్యకు 5 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు, కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు, ఈ కార్యక్రమంలో గౌడ సంఘం మండల అధ్యక్షులు దామోదర్ గౌడ్, మార్కెట్ మాజీ చైర్మన్ విజయ్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి సురేశ్ గౌడ్, జంగయ్య గౌడ్, పర్వతాలు గౌడ్, సైదులు గౌడ్, బాలరాజు గౌడ్, రమేష్ గౌడ్, శివ గౌడ్, భాస్కర్ గౌడ్, తదితరులు ఉన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం - మాజీ సర్పంచ్



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని సంజాపూర్ గ్రామానికి చెందిన దొడ్ల శ్రీహరి ఇటీవల మృతి చెందారు. ఆదివారం విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి మృతుడి నివాసానికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి మనోధైర్యం కల్పించారు, అనంతరం కుటుంబ సభ్యులకు 8 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు, కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## జేఈఈ ఆల్ ఇండియా 117వ ర్యాంకు సాధించిన నల్లమల విద్యార్థి



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** నల్లమల ప్రాంతమైన అచ్చంపేట పట్టణానికి చెందిన శివ రాధిక సత్యనారాయణ దంపతుల కుమారుడైన శివ రామ్ నాగ ప్రజీత్ జేఈఈ మెయిన్స్ లో ఆల్ ఇండియా స్థాయిలో 117వ ర్యాంక్ సాధించి పలువురు ప్రశంసలను అందుకున్నాడు జేఈఈ మెయిన్స్ లో ఆల్ ఇండియా ర్యాంకు సాధించిన శివ రామ్ నాగ ప్రజిత్ ను తల్లిదండ్రుల తో పాటు అన్నయ్య శివ సాయి నాగ ప్రవీణ్ బంధువులు, మిత్రులు పలువురు అభినందించారు.

# వీధి లైట్లు లేవు, వీధి లైట్లు కోసం స్తంభాలు లేవు



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రం లోని, శాసనపల్లి రోడ్డు, సరస్వతి నగర్ కాలనీలో వీధి లైట్లు లేవు, వీధి లైట్లు కోసం స్తంభాలు లేవు, వీధి దీపాలు లేక కాలని వాసులు ఇబ్బందులు పడుతున్నారు. విద్యుత్ లైన్ లేకపోవడంతో దూరప్రాంతం నుంచి కర్రలపైన వైర్లతో వినియోగదారులే లైన్ తీసుకుని తాత్కాలికంగా విద్యుత్ వాడుకుంటూ నెలనెలా బిల్లులు చెల్లిస్తున్నారు.రాత్రి అయితే ఈ ప్రాంతం చీకటి మయంగా మారి విషసర్పాలతో భయాందోళన చెందుతున్నారు. జిల్లా కేంద్రంలో ఎంతో అభివృద్ధి చెందుతున్న ఏరియాలలో వీధి లైట్లు లేక ప్రజలు చాలా రోజుల నుంచి ఇబ్బందులు పడుతున్నారు. వీలైనంత త్వరలో వీధి స్తంభాలు ఏర్పాటు చేసి వీధిలైట్లు ఏర్పాటు చేసేలా ప్రజా ప్రతినిధులు చొరవ చూపి అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## ప్రశాంతంగా టీజీపీఎస్సీ గ్రూప్ 1 పరీక్ష

### -483 మంది హాజరు,117 మంది గైర్హాజరు



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** తెలకపల్లి మండల కేంద్రంలో ఆదివారం అత్యంత ప్రగఢ్బందీగా నిర్వహించిన టీజీ పి ఎస్ సి గ్రూప్1 ప్రిలిమీనరీ పరీక్ష ప్రశాంతంగా ముగిసినట్లు నిర్వాహకులు తెలిపారు. మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల సెంటర్లో 288 మంది అభ్యర్థులగాను231 మంది హాజరు కాగా 57 మంది గైరాజరైనట్లు వారు తెలిపారు. గోవర్ధన్ రెడ్డి డిగ్రీ కళాశాల సెంటర్లో 312 మంది అభ్యర్థులకుగాను252 మంది హాజరు కాగా 60 మంది గైరాజరైనట్లు తెలిపారు. మొత్తం 2 సెంటర్లలలో 600 మంది అభ్యర్థులకు483 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకాగా 117 మంది అభ్యర్థులు గైర్హాజరు అయినట్లు వారు తెలిపారు. పరీక్ష నిర్వహణ ఏర్పాట్లలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని వసతులు ఏర్పాటు చేసినట్లు పరీక్షా సెంటర్ల నిర్వాహకులు తెలిపారు. పరీక్ష నిర్వహణకు సహకరించిన పోలీస్ శాఖ, ఆరోగ్య శాఖ మరియు పరీక్ష నిర్వహణ సిబ్బందికి వారు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా సెంటర్ల , డిపార్ట్మెంట్ ఆఫీసర్లు, పరీక్ష అడ్వైజర్లు, చీఫ్ సూపరిండెంట్ లు, పోలీస్ అధికారులు సిబ్బంది, హెల్త్ సిబ్బంది, నిర్వాహకులు తిరుపతయ్య, వి రాజ మహేందర్ రెడ్డి, ఎం ప్రకాష్ రెడ్డి, ఎస్ సందీప్ కుమార్, ఇన్విజిలేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ పొలంలో చెట్టుకు ఉరి వేసుకొని భార్య భర్తలు ఆత్మహత్య

### - పెద్దల మందలింపు -దంపతుల బలవన్మరణం



**లింగాల (బల్మూర్), మేజర్ న్యూస్:** తల్లిదండ్రులను, పెద్దలను ఎదిరించి ప్రేమ వివాహం చేసుకున్న దంపతులు ఒక ఏడాది గడవక ముందే భార్య భర్తలు వ్యవసాయ పొలంలో చెట్టుకు ఉరివేసుకుని బలవన్మరణం చెందిన హృదయ విషాదకరమైన సంఘటన బల్మూరు మండలం జీనుకుంట గ్రామంలో ఆదివారం తీవ్ర కలకలం రేపింది. ఏఎస్ఐ రేనయ్య తెలిపిన వివరాల ప్రకారం జీనుకుంట గ్రామానికి చెందిన మహేష్ (21) పోలా భానుమతి (19) ఒక సంవత్సరం క్రితం ప్రేమ వివాహం చేసుకున్నట్టు తెలిపారు. ఈ వివాహానికి ముందు గతంలో వీరి ప్రేమ పెళ్లి వ్యవహారంలో అమ్మాయి మైనర్ గా ఉన్నందున కేసు నమోదు కావడంతో మహేష్ జైలు జీవితాన్ని గడిపి బయటకు వచ్చాడు. అనంతరం మహేష్, భానుమతిలు ఒకరినొకరు ఇష్టపడి మరల గత ఏడాది పెళ్లి చేసుకున్నారని వెల్లడించారు. తమకు ఇష్టం లేని పెళ్లి చేసుకున్నారని తల్లిదండ్రులు మందలించడంతో మనస్థాపానికి గురైన వాళ్ళిద్దరూ క్షణికమైన ఆవేశంలో వ్యవసాయ పొలంలోని చెట్టుకు ఉరి వేసుకుని శనివారం రాత్రి ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. అమ్మాయి తల్లి ఎల్లమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని సీఐ రవీందర్ పర్యవేక్షణలో దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. పెళ్లయి ఏడాది కూడా గడవకముందే భార్య భర్తలు చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకోవడంతో గ్రామము విషాదఛాయలు అలముకున్నాయి.

## ఐజ పట్టణంలో పడకేసిన పారిశుధ్యం.. ప్రబలుతున్నా సీజనల్ వ్యాధులు

### - పట్టించుకోని అధికారులు ప్రజప్రతినిధులు.

### - దోమలు..విషపురుగుల మధ్య జీవన పోరాటం చేస్తున్నా బుడగ జంగాల ప్రజలు



ఐజ మేజర్ న్యూస్ : జోగులాంబ గద్వాల జిల్లా ఐజ పట్టణంలో గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు. బుడగ జంగాల కాలనిలో నీ గుంతల లో నీరు నిలువ ఉండడంతో అట్టి గుంతలు మూసీనది నీ తలపి స్తుంన్నాయి. దీనితో రాత్రి వేళల్లో.. దోమల తో పోరాటమే సాగిస్తూ న్నారు . చాలా మంది చిన్న పిల్లలు పెద్దల సీజనల్ వ్యాధులకు గురై హాస్పిటల్ చుట్టూ తిరుగుతున్నారు..అంతే కాకుండా వాటికి తోడు విషాపురుగులు (పాములు) కూడా సంచరించడం తో ఏ క్షణం ఏమీ జరుగుతుందో.... అంటూ బిక్కు బిక్కుమంటూ జీవన పోరాటం సాగిస్తున్నారు. ఎలెక్షన్స్ టైం లో మాత్రం... మీకు డ్రైనేజీలు నిర్మిస్తాం... సీసీ రోడ్లు వేయిస్తమంటూ కళ్ళ బొల్లి మాటలు చెప్పి ఓట్లు దండుకుంటున్నారు కానీ...ఎలక్షన్స్ అనంతరం ఒక్క నాయకుడు కూడా పట్టించుకొనే పరిస్థితుల్లో లేదు. కనీసం అధికారులైన పట్టించు కొంటారంటే అదీలేదు. కేవలం ఇంటి పన్నులు వసూలు వసూలు చెయ్యడం తప్పా! మా కష్టాలు పట్టించుకోవడం లేదు అంటూ కాలని వసూలు వాపోతున్నారు. కాబట్టి జిల్లా అధికారులైన స్పందించి. మా యొక్క సమస్యను పరిష్కరించి దోమలు.విషాపురుగుల నుండి రక్షించాలని ప్రాదే యపడుతున్నారు.

## అంతర్జాతీయ దృక్పథం సిపిఎంకే సాధ్యం.ఏ.వెంకటస్వామి




**ఐజ మేజర్ న్యూస్ :** విశ్వ మానవాళి శ్రేయస్సు కోసం అంతర్జాతీయ దృక్పథాన్ని కలిగి సమాజ మార్పు కోసం పోరాడేది సిపిఎం పార్టీ మాత్రమే అని సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ.వెంకటస్వామి అన్నారు ఆదివారం స్థానికంగా ఒక ప్రైవేటు పాఠశాలలో ప్రారంభమైన రాజకీయ శిక్షణ తరగతులకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం లోనే ప్రపంచం లో దోపిడీకి పీడనకు గురి అవుతున్న ఆధిపత్యానికి వ్యతిరేకంగా ప్రజలు కార్మికులు చేసే పోరాటాలకు భారతదేశం బాసటగా నిలవాలని రాసుకున్నమని,రాజ్యాంగ స్ఫూర్తితో ప్రపంచ కార్మికులారా ఏకంకండి అని నినదించిన మహోన్నతుడు కారల్ మార్క్స్ స్ఫూర్తితో సిపిఎం పార్టీ అంతర్జాతీయ దృక్పథాన్ని కలిగి ప్రపంచంలో ఏ దేశంలో కార్మికులకు పిడితులకు అన్యాయం జరిగిన వారికి సంఘీభావంగా సిపిఎం పార్టీ ఉంటుందని అన్నారు అగ్ర దేశాలు యుద్ధ కాంక్షతో సహజ వనరులు స్వయం సమృద్ధి కలిగి ఉన్న దేశాలపై ఆధిపత్యం కోసం దాడులు చేస్తున్నారని అన్నారు దాడులు యుద్ధాల ద్వారా ప్రపంచాన్ని ఆర్థిక మాంద్యం పేదరికం లోకి నెట్టి వేస్తున్నాయని అన్నారు పెట్టుబడిదారి సమాజం తన స్థానాన్ని సుస్థిరం చేసుకోవడం కోసం ఒక్కో ఖండంలో ఒక్కో దేశంలో ఒక రకమైన విద్వేషాలు సృష్టిస్తుందని అన్నారు ఒక దేశంలో మతం పేరున మరొక దేశంలో జాతుల పేరిట మరొక దేశంలో అభూత కల్పనల పేరుతో వివక్ష అసమానతలను పెంచి పోషిస్తాయని అన్నారు కమ్యూనిస్టులు వసుదైక కుటుంబ భావనతో అంతర్జాతీయ దృక్పథాన్ని కలిగి ఉండి విశ్వ మానవాళి శ్రేయస్సు కోసం నిరంతరం పోరాడతారని అన్నారు భిన్నత్వంలో ఏకత్వం కలిగి ఉన్న మన దేశంలో వివిధ వర్గాల ప్రజల మధ్య ఐక్యత కోసం కృషి చేస్తూనే సమాజ మార్పు కోసం ఉద్యమాలు చేయాలని కార్యకర్తలకు నిర్దేశం చేశారు ప్రపంచానికే మార్గదర్శి ఐన భారత రాజ్యాంగ పరిరక్షణ కోసం అన్ని వర్గాల ప్రజలను సమీకరించి పోరాడటంలో పార్టీ కార్యకర్తలు ముందు ఉండాలని పిలుపునిచ్చారు ఈ శిక్షణ తరగతులకు సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు, వడ్డేపల్లి మండల కార్యదర్శి.పరంజ్యోతి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జి.రాజు ఉప్పేర్ నరసింహ అయిజ మండల కార్యదర్శి రాజోలి మండల కార్యదర్శి విజయ్ కుమార్ నాయకులు పెద్ద రాముడు సవారన్న రంగన్న నాగరాజు భీముడు చిన్న నరసింహ తిరుమలు వీరేష్ తో పాటు అయిజ వడ్డేపల్లి రాజోలి మండలాలకు చెందిన సిపిఎం పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

## బీచుపల్లి రామాలయంలో సీతారాముల కళ్యాణం



**ఎర్రవల్లి మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లిమండల కేంద్రంలోని పవిత్ర పుణ్యక్షేత్రం బీచుపల్లి లో ఆదివారం బీచుపల్లి పుణ్యక్షేత్రం శ్రీ కోదండ రామస్వామి దేవాలయంలో పునర్వసు నక్షత్రం పురస్కరించుకొని శ్రీ సీతారాముల వారి కళ్యాణం ఘనంగా నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమమును శ్రీ దత్తు స్వామి భానుమూర్తి నిర్వహించారు. మరియు విశ్వహిందూ పరిషత్ ధర్మ ప్రసార సమితి వారు స్వామివారి కళ్యాణంకు విచ్చేసిన భక్తులకు దేవాలయమునకు విచ్చేసిన భక్తులకు దేవాలయం పాలకమండలి అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు ఆలయ మేనేజర్ సురేంద్ర రాజు తెలియజేశారు.

## చిన్నారులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** వనపర్తి నియోజకవర్గంలోని శ్రీరంగాపురం మండలం నాగసానిపల్లి గ్రామానికి చెందిన బీరం రాజశేఖర్ రెడ్డి కూతుర్ల పుట్టు చీర కార్యక్రమానికి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి ఎంపీపీ కిచ్చా రెడ్డి,వనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్ , కౌన్సిలర్ జయసుధ మధు గౌడ్ ,విష్ణు రెడ్డి, జైపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పదవి విరమణ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మేఘారెడ్డి



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** ఏఎస్ఐ, పీసీఆర్ వనపర్తి వాద్యుల వెంకటేశ్వర్ రెడ్డి రెడ్డి పదవి విరమణ సన్మాన కార్యక్రమంలో ఏఎస్ఐ వెంకటేశ్వర్ రెడ్డి ని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏఎస్ఐ, పీసీఆర్ వెంకటేశ్వర్ రెడ్డి ఈ పదవి విరమణ తర్వాత కుటుంబ సభ్యులతో ఆయురారోగ్యాలతో సంతోషంగా జీవితం గడపాలన్నారు. ఈ కార్యక్రమంలో తూడి శ్రీనివాస్ రెడ్డి ,వనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్, రామ్ రెడ్డి, పెద్దమందడి ఎంపీపీ రఘు ప్రసాద్ , రామకృష్ణారెడ్డి, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి ని పరామర్శించిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**వనపర్తి బ్యూరో, మేజర్ న్యూస్ :** పెబ్బేరు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎద్దుల విజయ వర్ధన్ రెడ్డి గత మూడు రోజుల క్రితం గుండె ఆపరేషన్ చేయించు కుని పెబ్బేరు పట్టణానికి వచ్చిన సందర్భంగా ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి వారి నివాసానికి వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకుని వారికి మనోధైర్యాన్ని కల్పించారు.ఈ కార్యక్రమంలో పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కుక్కల దాడిలో 9 మేకలు మృతి

### - ఆదుకోవాలని ప్రభుత్వానికి బాధిత కుటుంబం వినతి



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రంలోని గాంధీ నగర్ కు చెందిన గంధం బర్ల బుచ్చమ్మ భర్త లేట్ గంధం బర్ల జాను వృత్తి గేదె పాలు ,మేకల పెంపకం తో ఎన్నో సంవత్సరాలుగా వాటిని నమ్ముకొని జీవనం గడుపుతున్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం తెల్లవారుజామున సుమారు మూడు గంటల సమయంలో బర్ల బుచ్చమ్మ గేదెల, మేకల షెడ్డులోకి వీధి కుక్కలు ప్రవేశించి విచక్షణ రహితంగా 9 మేకలపై దాడి చేసి చంపి వేశాయి. ఈ క్రమంలో రోజువారీ దినచర్య లో భాగంగా పాలు పితకడానికి వచ్చిన కుటుంబ సభ్యులు అది చూసి బోరున విలపించారు. ఇప్పుడు మా కుటుంబానికి ఎలాంటి ఆధారము కానీ ఉపాధి గాని లేదు ప్రభుత్వమే మమ్మల్ని అన్ని విధాలుగా ఆదుకొని సహకరించాలని ,లేని యెడల ఆత్మహత్యే మాకు శరణ్యమని బాధిత కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. వీధి కుక్కల నుండి చిన్నారులకు , గొర్ల పెంపకం దారులకు ఎన్నో సమస్యలు ఎదురవుతున్నాయి. ప్రభుత్వ అధికారులు వాటిని అరికట్టడంలో శ్రద్ధ వహించి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణ , డి.రవి ప్రసాద్ ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు గంధం లక్ష్మయ్య, రిపోర్టర్ గంధం దినేష్ ,డి శేఖర్, బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.

## గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ



**వనపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్ష ఆదివారం ప్రారంభం కావడంతో ఉదయం వనపర్తి జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట భద్రతా బందోబస్తు ఏర్పాటు చేశారు. విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. జిల్లాలో 17 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని ఎస్పీ తెలిపారు.

# జిల్లాలో ప్రశాంతంగా గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** జిల్లాలో ఆదివారం గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష ప్రశాంతంగా నిర్వహించినట్లు రీజినల్ కో ఆర్డినేటర్ చంద్రశేఖర్ తెలిపారు. పరీక్ష కోసం జిల్లాలో మొత్తం 17 కేంద్రాల్లో పరీక్ష నిర్వహించినట్లు తెలిపారు. వాటిలో వనపర్తి లో 15 కేంద్రాలు ఉండగా , 2 కొత్తకోట లో 2 ఉన్నాయని తెలిపారు. మొత్తం 4,843 మంది అభ్యర్థులు జిల్లాలో పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా.. 4,007 మంది హాజరయ్యారన్నారు. 836 మంది అభ్యర్థులు పరీక్షకు గైర్హాజరు అయినట్లు ఆర్. సి చంద్రశేఖర్ తెలిపారు.

## మూడోసారి ప్రధానిగా మోదీ ప్రమాణస్వీకారం...

### - స్వీట్లు పంచిన బిజెపి కార్యకర్త సురేష్



**రాజాపూర్, మేజర్ న్యూస్ :** దేశ ప్రధానిగా నరేంద్ర మోదీ మూడోసారి ప్రమాణ స్వీకారం చేస్తున్న శుభ సందర్భంగా ఆదివారం రాజాపూర్ మండలంలోని ముదిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన బిజెపి కార్యకర్త సురేష్ ముదిరాజ్ స్వీట్లు పంచి సంబరాలు జరుపుకున్నారు.



ముదిరెడ్డిపల్లి గ్రామంలోని భూత్ నెంబర్ 114, 115లలో రాయపల్లి, ముదిరెడ్డిపల్లి కార్యకర్తల తో స్వీట్లు పంచినట్లు సురేష్ తెలిపారు. ఈ సందర్భంగా పలువురు బిజెపి నాయకులు మాట్లాడుతూ ప్రజల ఆశీర్వాదం ఎల్లప్పుడూ బిజెపికి ఇలాగే ఉండాలని అన్నారు. తెలంగాణలోని పలువురు ఎంపీలకు కేంద్ర మంత్రులుగా అవకాశం రావడం పట్ల వారు సంతోషం వ్యక్తం చేశారు. మున్ముందు తెలంగాణలో సైతం కాషాయ జెండా అధికారంలోకి రావడం ఖాయమని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల వైస్ ప్రెసిడెంట్ గంగాధర్ గౌడ్, సురేష్ ముదిరాజ్, రవీందర్, బీజేవైఎం గ్రామ అధ్యక్షుడు మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ సగర సంఘం నూతన అధ్యక్షులుగా చీర్ల గోవర్ధన సాగర్ ఎన్నిక



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** వనపర్తి పట్టణ సగర సంఘం నూతన అధ్యక్షులుగా చీర్ల గోవర్ధన సాగర్ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర సగర సంఘం అధ్యక్షులు శేఖర సాగర గోవర్ధన్ సాగర్ చే ప్రమాణ స్వీకారం చేయించారు. గోవర్ధన్ సాగర్ మాట్లాడుతూ సగర కుల అభివృద్ధి కొరకై ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సహాయ సహకారాలు అందజేస్తూ సగర జాతి కొరకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సగర యువజన అధ్యక్షులు సురేష్ సాగర్, వనపర్తి జిల్లా సంఘం అధ్యక్షులు తిరుపతయ్య సాగర్ , ఆంజనేయులు, సుగురు బాలస్వామి, సురేందర్, చీరల దేవేంద్రం, చీర్ల విష్ణుసాగర్, గోపాల్,చిలక సత్యం, పల్లె సత్యనారాయణ, పెద్ద నాగులు, ఆర్కె రవి, పోతులపల్లి రాజు, స్వామి చిలక సత్యం, సుగూర్ రాజేందర్, పెద్ద సంఖ్యలో కులస్తులు పాల్గొన్నారు.

# పొలంలో వాన నీరు రైతు కంట కన్నీరు

### - పొలంలో నీరు చేరి కొట్టుకపోయిన మొక్కజొన్న విత్తనాలు

### - ఒక లక్ష రూపాయలు ఆస్తి నష్టం



**లింగాల, మేజర్ న్యూస్:** ఆరుగాలం కష్టపడిన రైతు శ్రమంతా చేతికి అందుతుందనే ధీమా లేదు. అయినా రైతులు మాత్రం అటు ప్రకృతి మీద ఇటు ప్రభుత్వం మీద భారం వేసి సాగుతున్నారు. ఓవైపు అతివృష్టి మరోవైపు అనావృష్టి అనునిత్యం రైతుకు వెంటాడుతూనే ఉంటాయి. అన్నదాతల జీవితాలకు భరోసా లేని పరిస్థితులు తెస్తున్నా, వ్యవసాయం పెనుబారంగా మారుతున్నదనేదానికి లింగాల శివారులో పొలంలో వాన నీరు రైతు కంట కన్నీరు నింపింది. వివరాలలోకి వెళితే మండల కేంద్రమైన లింగాల శివారులోని వ్యవసాయ రైతు కొండమోని సత్యం ముదిరాజ్ గంపెడంత ఆశతో మండుటెండలో తన పొలం చదును చేసుకొని అప్పుచేసి పెట్టుబడి పెట్టి పొలాన్ని దున్నుకొని అదును చూసి విత్తనాలు వేసుకున్నాడు. రైతు ఆశల మీద నీళ్లు గుమ్మరించినట్లు ఓ రాత్రి కురిసిన భారీ వర్షానికి పొలంలో వాన నీరు నిలిచి విత్తిన మొక్కజొన్న గింజలన్నీ నీళ్లలో తేలియాడుతూ కొట్టుకొని పోయి రైతు కంట కన్నీరు పెట్టించింది.ఆదివారం బాధిత రైతు సత్యం ముదిరాజ్ మాట్లాడుతూ శుక్రవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి తన వ్యవసాయ పొలంలో నీరు నిలిచి పెద్ద పెద్ద మడుగులుగా ఏర్పడ్డాయని పల్లపు ప్రాంతానికి నీరు వెళ్ళిపోతుందని ఆశించినట్లు తెలిపారు. ఆదివారం వరకు కూడా పొలంలో నీళ్లు అలాగే ఉన్నాయని, విత్తనాలు విత్తిన సాళ్లలో కూడా నీరు నిలిచి వాన నీటి ప్రవాహానికి విత్తనాలు కొట్టుకొని పోయాయని వాపోయారు. ఎంతో వ్యయ ప్రయాసాల కోర్చి 8 ఎకరాలలో మొక్కజొన్న గింజలను విత్తుకోగా పొలంలో నిలిచిన వాన నీరు మూలంగా కొట్టుకొని పోగా సుమారు ఒక లక్ష రూపాయలు నష్టం తోపాటు కుటుంబ సభ్యుల కష్టం నీటిపాలైందని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పుల పాలైన తమను ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన కోరారు.ఒక ప్రక్కన వ్యవసాయ శాఖ నీటి యాజమాన్య పద్ధతుల ద్వారా పొలంలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవడం, భూమి కోతకు గురికాకుండా, భూసారం కొట్టుకొని పోకుండా కాపాడుకోవడం వంటి జాగ్రత్తలను చెబుతున్న రైతులు పట్టించుకోకపోవడం విచారకరం. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా రైతులు వ్యవసాయ శాఖ అందించే నీటి యాజమాన్య పద్ధతులు అదేవిధంగా వ్యవసాయ పరంగా ఇచ్చే సూచనలు సలహాలను రైతులు పాటించి సరియైన మెలకువల ద్వారా సాగు చేసి ప్రయోజనం పొందాలని ఏవో నాగార్జున రెడ్డి సూచించారు.

# యువత క్రీడల్లో మంచి గుర్తింపు తీసుకరావాలి

**★తాజా మాజీ సర్పంచ్ పొలమోని బాలమణి అశోక్**



కందుకూరు, మేజర్‌న్యూస్ (జూన్ 09): యువత క్రీడల్లో ప్రతిభ కనభర్చి గుర్తింపు తీసుకరావాలని తాజా మాజీ సర్పంచ్ పొలమోని బాలమణి అశోక్ ముదిరాజ్ అన్నారు. కందుకూరు మండలం దాసర్లపల్లి గ్రామంలో డీపీఎల్ క్రికెట్ లీగ్ సీజన్ 4 ముగింపు కార్యక్రమంలో భాగంగా ఆదివారం మాజీ సర్పంచ్‌లు ముఖ్యఅతిథిగా పాల్గొని విజయం సాధించిన జట్లకు బహుమతులను నాయకులతో కలిసి అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... క్రీడలతో శారీరక దారుఢ్యంతో పాటు, మానసిక దృఢత్వం కలుగుతాయని అన్నారు. గ్రామ స్థాయి నుండి జాతీయ స్థాయికి ఎదగాలని సూచించారు. సోదరబావంతో కలిసిమెలిసి ఆటలు ఆడాలని పేర్కొన్నారు. క్రీడలలో గెలుపోటములను సమానంగా తీసుకోవాలన్నారు. విజేతగా నిలిచిన జట్టుకు 15 వేల నగదు బహుమతి మాజీ సర్పంచ్ బాలమణి అశోక్ అందజేశారు. ద్వితీయ స్థానంలో నిలిచిన జట్టుకు మాజీ ఉపసర్పంచ్ టేకుమల్ల మంగాదేవి బాల్‌రాజ్ అందించారు. టోర్నమెంట్ నిర్వహణకు ఎంపీటీసీ తాండ్ర ఇందిరదేవేందర్, రాజు శర్మ, జమ్ముల ప్రదీప్‌రెడ్డిలు తలా 5 వేల నగదును అందించారు. కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి బిఆర్ఎస్ నేత ఆర్థిక సహాయం



మాడ్గుల, మేజర్‌న్యూస్ ( జూన్ 09): మాడ్గుల మండలం నాగిల్ల గ్రామానికి చెందిన పి. శ్రీనివాస్‌గౌడ్ గతకొంత కాలంగా అనారోగ్యంతో బాదపడుతూ శుక్రవారం మృతిచెందాడు. ఈమేరకు విషయం తెలుసుకున్న బిఆర్ ఎస్ నాయకులు పాలకూర్ల రాజుగౌడ్ ఆదివారం మృతుడి కుటుంబీకులను పరామర్శించి వ్యక్తిగతంగా 3వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. మృతుడి కుటుంబీకులను పరామర్శించినవారిలో ఎంపిటిసి పాలకూర్ల నారమ్మబాల్‌రాజ్‌గౌడ్, గౌడ సంఘం గ్రామాధ్యక్షులు శంకర్‌గౌడ్, మాజీ వార్డుసభ్యులు వెంకటయ్యగౌడ్, గౌడసంఘం నాయకులు వెంకటయ్య గౌడ్, సత్యనారాయణ గౌడ్ తదితరులున్నారు.

# భవిష్యత్తు తెలంగాణ బీజేపీదే

**– కేంద్ర మంత్రిని కలిసిన శ్రీవర్ధన్‌రెడ్డి**



షాద్‌నగర్, మేజర్ న్యూస్ (జూన్ 09) : భవిష్యత్తు తెలంగాణ బీజేపీదేనని బీజేపీ రాష్ట్ర నాయకులు శ్రీవర్ధన్‌రెడ్డి అన్నారు. కేంద్ర మంత్రిగా కిషన్‌రెడ్డి బాధ్యతలు తీసుకోవడంతో శ్రీవర్ధన్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి మాట్లాడారు. దేశ ప్రజలు మోడీ ప్రభుత్వాన్ని ఆదరించి పట్టం కట్టడం శుభ పరిణామమన్నారు. మోడీ ప్రభుత్వం కేంద్ర మంత్రివర్గంలోకి కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లను తీసుకోవడం మనందరికీ గర్వకారణమన్నారు. మన ప్రాంత ప్రగతికోసం ఇద్దరు మంత్రులు శక్తివంచన లేకుండా కృషి చేస్తారనే నమ్మకం ఉందని, మంత్రివర్గంలోకి తీసుకున్న బీజేపీ అధినాయకత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రాబోయే రోజుల్లో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

## కలకొండలో ఘనంగా జయశంకర్ బడిబాట



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూన్ 09): మాడ్గుల మండలం కలకొండ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో ఆదివారం గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పాఠశాలల్లో సమకూరే పాఠ్యపుస్తకాలు, దుస్తులతో పాటు పౌష్టికాహారంతో కూడిన మధ్యాహ్నభోజనం తదితర వసతుల గురించి విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాల్లో అర్హులు, అనుభవం కలిగిన ఉపాధ్యాయులు ఉన్నందున విద్యార్థులు ఉన్నతంగా ఎదిగేందుకు అవకాశం ఉందని, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్నవారే ఉన్నతమైన స్థాయిల్లో రాణిస్తున్నట్లు అవగాహన కల్పించారు. తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని కోరారు. ఈ బడిబాట కార్యక్రమంలో జడ్‌పిహెచ్‌ఎస్ ఉపాధ్యాయబృందం రాజశేఖర్‌రెడ్డి, కాటమయ్య, కృష్ణమోహన్, ఎం. రమేష్, రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**నూతన వధూవరులకు మండల కాంగ్రెస్ అధ్యక్షులు బికెఆర్ ఆశీస్సులు**



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూన్ 09): మాడ్గుల మండలం కాశగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మదార్ కుమార్తె వివాహం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఆమనగల్లు మార్కెట్‌కమిటి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి, మండల కాంగ్రెస్ ఎస్సీసెల్ అధ్యక్షులు, బ్రాహ్మణపల్లి తాజా మాజీ సర్పంచ్ పులికంటి లక్ష్మయ్య, కాంగ్రెస్ ఓబిసిసెల్ అధ్యక్షులు నారకట్ల వెంకటయ్యయాదవ్‌లు స్థానిక కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులతో కలిసి హాజరయ్యారు. ఈసందర్భంగా నూతన వరుడిని ఆశీర్వదించి అభినందించారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో డైరెక్టర్ రాజమోని రమేష్‌యాదవ్, కాంగ్రెస్ నాయకులు సిరగోని సత్యంయాదవ్, జెల్ల యాదయ్యగౌడ్, జెల్ల కొండల్‌గౌడ్, ఎస్.కె.సైదులు, గజ్జె లక్ష్మయ్య, సిరగోని వెంకటయ్య, పగడిపాల శివ, యువజన కాంగ్రెస్ బ్రాహ్మణపల్లి గ్రామకమిటి అధ్యక్షులు రాజమోని ఆంజనేయులుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## కేశవస్ వేద అకేసీమి ప్రారంభించిన మేయర్



బాలాపూర్ మేజర్ న్యూస్( జూన్ 09): 20వ డివిజన్ అన్నపూర్ణ కాలనీలో నూతనంగా కేశవస్ వేద అకేసిమి ప్రారంభోత్సవ కార్యక్రమంలో మేయర్ పాల్గొని ఆమె ప్రారంభించారు. మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 20వ డివిజన్ అన్నపూర్ణ కాలనీలో నూతన కేశవస్ వేద అకేసిమి ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా స్థానిక కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్ రెడ్డి తో పాటు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి హాజరై ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గట్టు బాలకృష్ణ, అమృత నాయుడు, కుమార్, ఇనిస్టిట్యూట్ చైర్మన్ వెంకటేష్, శ్రీనివాసరెడ్డి, రేణు రావు, వెంకటేష్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఆల్ ఇండియా నీట్ ఫలితాలలో 640 మార్కులు సాధించిన సీత ప్రనూష

**★టీ ఎస్ పి ఎ అధ్యక్షుడు గుడ్ల శ్రీనివాస్ మారాజ్ సీత ప్రనూష ను అభినందించారు**



బాలాపూర్ మేజర్ న్యూస్( జూన్ 09): ఆల్ ఇండియా నీట్ ఫలితాలలో 640 మార్కులు సాధించిన సీత ప్రనుష ను అభినందించి ఘనంగా సత్కరించారు. బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 28వ డివిజన్ శ్రీనిలయ కాలనీ చెందిన సంతోషి కృష్ణ మాదిగ దంపతుల కుమార్తె సీతా ప్రనూష నీట్ ఫలితాలలో 640 మార్కులు సాధించింది. సీతా ప్రనూష ను ఈ సందర్భంగా టిఎస్పిఏ తెలంగాణ స్టూడెంట్స్ పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గుడ్ల శ్రీనివాస్ మహారాజ్ ఆశీర్వదించి మనస్ఫూర్తిగా అభినందించి ఘనంగా శాలువాతో సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... భవిష్యత్తులో ఉన్నతమైన స్థాయికి ఎదగాలని పేద ప్రజలకు వైద్య సేవలు అందించాలని సీతా ప్రనూష ను కోరారు. ఈ కార్యక్రమంలో గట్టు బాలకృష్ణ, శ్రీ నిలయ కాలనీ అధ్యక్షుడు రామ్మోహన్, రాజేశ్వరరావు, సూర్య తేజ నాయుడు, రవీందర్ నాయుడు, పాల్గొన్నారు.

## కార్పొరేటర్ పసునూరి బిక్షపతి చారికి విశ్వ సేవారత్న అవార్డు



బాలాపూర్ మేజర్ న్యూస్( జూన్ 09): మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 27వ డివిజన్ కార్పొరేటర్ పసునూరి బిక్షపతి చారికి విశ్వ సేవా రత్న అవార్డు అందజేశారు. నారాయణగూడ జన సేన హాల్లో జరిగిన విశ్వబ్రాహ్మణ ధర్మపీఠం తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం వారి ఆధ్వర్యంలో విశ్వకర్మ ప్రజ్ఞ విశిష్టతలకు ప్రతిష్టాత్మక పురస్కారం మహోత్సవంలో భాగంగా మీర్పేట్ కార్పొరేషన్ 27వ డివిజన్ బ్రహ్మశ్రీ పసునూరి బిక్షపతి చారి కీ విశ్వ సేవారత్న అవార్డు ఇచ్చి శాలువాలతో ఘనంగా సత్కరించారు. తెలంగాణ రాష్ట్ర మొదటి స్పీకర్ ప్రస్తుత ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు వేములవాడ మదన్మోహన్ చారి చేతుల మీదగా ఈ అవార్డు అందజేశారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు పులికల్ల శ్రీనివాసచారి, శివానంద చారి, పెద్దపల్లి బ్రహ్మాచారి, యాదగిరి చారి, అంతోజు దయానంద చారి, పడకండి వెంకటాచారి, భాస్కర్ చారి, చందు, అనిల్, విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు మహిళలు పాల్గొన్నారు.

# చింతుల్ల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**- ఉపాధ్యాయులను శాలువాతో సన్మానం**

**- వేదిక :హైదరాబాదులో కర్మన్ ఘాట్ , చిందం హొటల్**



యాచారం మేజర్ న్యూస్ (జూన్ 09): మండల పరిధిలో చిం తుల్ల జిల్లా పరిషత్ ఉన్నత ప్రభుత్వ పాఠశాల 1993 - 94 పదవ తరగతి చదివిన విద్యార్థులు హైదరాబాదులో కర్మన్ గ ట్ ,చిందుర హొటల్లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం ఈ కార్యక్రమంలో భాగంగా వారు మాట్లాడుతూ.... తన చిన్నతనములో చదివిన విద్యార్థు లు విద్యాబుద్ధులు, మంచి క్రమశిక్షణ, విలువలతో కూడిన విద్యను బోధించిన ఉపాధ్యాయులను శాలువాతో ఘనంగా సన్మానించారు. వారు నేర్పిన చదివే ఈరోజు ఉద్యోగాలు, వ్యాపార రంగాల్లో స్థిరపడి, గౌరవప్రదమైన జీవన విధానంలో కొనసాగుతున్నామని తన ప్రసంగంలో విద్యార్థులు మాట్లాడారు. ప్రేమగా, ఆప్యాయతలు ఒకరినొకరు పలకరించుకున్నారు. తరగతి గదిలో తన చిన్న నాటి. చిలిపి శ్రేష్టలను యాది చేసుకొని నవ్వుతూ మాట్లాడుకున్నారు. ఒకే వేదికలో అందరు కలుసుకోవడం ఆనందోత్సవంలో వారు మునిగిపోయారు. తమ అమూల్యమైన సమయాన్ని కొద్ది గంటలపాటు సరదాగా గడిపారు. ఈ కార్యక్రమంలో అంకనీ ఈశ్వర్. డి వెంకటేశ్వర్లు. వై ఆంజనేయులు, ఎస్ రాజేష్, ఏ రాజిరెడ్డి, వెంకటేష్, యశోద, ప్రతిభ, శ్రీమన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సిఎం రేవంత్ సొంత జిల్లాలో విచ్చలవిడిగా భూ కబ్జాలు

- తాండూరులో పది కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూమి అమ్మడానికి కొందరి స్కెచ్.....
- అధికార పార్టీ నేతల వాటాలు,అండదండలతో మాయమవుతున్న ప్రభుత్వ భూములు
- తాండూరులో బీహార్ రాష్ట్ర కల్చర్ షురూ
- అంతులేని అక్రమాలు జరుగుతున్న నోరుమెదపని కొందరు దద్దమ్మ నేతలు
- ప్రభుత్వ పెద్దలపై దుమ్మెత్తి పోస్తున్న ప్రజలు


కబ్జాకు గురైన ప్రాంతం.

తాండూరు, మేజర్‌న్యూస్(జూన్ 09):వికారాబాద్ జిల్లా తాండూరు ప్రాంతంలో ప్రతినిత్యం ఎదో ఒక చోట అతి విలువైన ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతున్నాయి.ఇన్ని జరుగుతున్న అక్రమాలను నియంత్రించడం కోసం ఎవరు పట్టించుకున్న పాపాన పోవడంలేదు.భూ కబ్జాలకు పాల్పడుతున్న వారికి అధికార పార్టీకి చెందిన కొందరు నేతలు మద్దతు ఇస్తూ తమ వాటాలు తాము తీసుకోవడం,ఇతర నేతలు కూడా కొందరు అందినంత మేరకు మ్యామ్యాలు తీసుకోవడంతో భూ కబ్జా మాఫియాలు రెచ్చి పోతున్నారు.కొన్ని వాటిలో అధికారులు అక్రమాలకు సంకెళ్లు వేస్తుండగా బడా నేతలు జోక్యం చేసుకోవడం,ఉన్నతాధికారులతో ఒత్తిడ్లు తేవడంతో కింది స్థాయి అధికారులు కూడా కొందరు ఇక్కడ తాము పర్మనెంట్ గా ఉండేది లేదు పోయేది లేదు అనుకోని మ్యామ్యాలకు లొంగడంతో ప్రభుత్వ భూములకు రక్షణ లేకుండాపోతుంది.తాండూరు ప్రాంతంలో కొన్ని నెలల నుండి బీహార్ రాష్ట్ర కల్చర్ కనిపిస్తుందని చెప్పవచ్చు.హద్దుపద్దు లేకుండా ల్యాండ్ మాఫియా,ఇసుక మాఫియా,స్టోన్ మాఫియా,తదితర అక్రమ వ్యాపారాలు యథేచ్ఛగా సాగుతున్నాయి.దింతో ప్రభుత్వ పెద్దలపై పలువురు దుమ్మెత్తి పోస్తున్నారు. గతంలో ఇలాంటి కల్చర్ లేదని,ఇప్పుడేమిటి పెచ్చు పెరిగిపోతోందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తాజాగా ఇందులో భాగంగానే తాండూరు పట్టణంలోని నడి బొడ్డున ఉన్న విజయ విద్యాలయ హై స్కూల్ కు ఆనుకోని ఉన్న సర్వే నెంబర్ 111 లో గలా ప్రభుత్వ భూమిని కొందరు కబ్జా చేశారు.ప్రభుత్వ భూమి అని తెలినప్పటికిని భూమిని మొత్తం చదను చేసి చుట్టూ పెన్సినీగ్ చేశారు.ఈ భూమి విలువ దాదాపుగా పది కోట్ల రూపాయల మేరకు ఉంటుంది. గతంలో అంటే కొన్నేళ్ల క్రితం కొందరు ప్రబుద్ధులు ఈ భూమిని కబ్జా చేయడానికి ప్రయత్నించారు.దీంతో కొందరు ప్రభుత్వానికి ఫిర్యాదు చేసి కోర్టును ఆశ్రయించారు. కోర్టు అన్ని విషయాలు పరిగణలోకి తీసుకొని హై కోర్టు పర్మనెంట్ స్టే ఇచ్చింది.రెవిన్యూ అధికారులు కూడా ఇది ప్రభుత్వ భూమి అని కోర్టుకు నివేదిక సమర్పించి ఇది ప్రభుత్వ భూమి అని తేల్చి చెప్పారు.ఐతే ఇటీవలనే కొందరు ఫేక్ డాకుమెంట్స్ సృష్టించి ఈ భూమి తమదే అంటూ పెన్సింగ్ చేశారు.దీంతో ఇక్కడ పెద్ద ఎత్తున దుమారం రేగుతోంది.ఇది ప్రభుత్వ భూమి అని కోర్టు తోపాటు రెవిన్యూ అధికారులు కూడా తేల్చి చెప్పిన కబ్జాకు పాల్పడడం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు.కొందరు ఈ భూమిని కబ్జా చేసి ప్లాట్లుగా చేసి అమ్మడానికి స్కెచ్ వేసినట్లు తెలుస్తోంది. ఇందుకుగాను అధికార పార్టీకి చెందిన ఒక బడా నేత తమ వాటా తాము తీసుకొని మద్దత్తు ఇస్తున్నట్లు ప్రచారం సాగుతోంది. అటు వైపు కన్నెత్తి చూడవద్దని రెవెన్యూ అధికారులకు కూడా అల్టిమేటం ఇచ్చినట్లు ఒక అధికారి పేర్కొన్నారు.ఇక్కడ ఇంత జరుగుతున్నా అధికార పార్టీకి చెందిన నేతల తోపాటు ఇతర పార్టీలకు చెందిన నేతలు, కౌన్సిలర్లు ఎందుకు ముందుకు రావడం లేదని పలువురు ప్రశ్నిస్తున్నారు. చిన్నచిన్న వాటికి ముందుకు వచ్చి ఫోటోల కోసం ఫోజులు ఇచ్చే నేతలు ప్రభుత్వ భూమి కబ్జా అవుతున్న నోరు మెదపక పోవడంతో ఆంతర్యం ఏమిటని పలువురు అంటున్నారు.ఏదేమైనా ప్రశాంతంగా ఉండే తాండూరు ప్రాంతంలో ఇలాంటి భూ కబ్జాలకు,అవినీతి అక్రమాలకు తావు ఇవ్వకూడదని పలువురు మేధావి వర్గాలు పేర్కొంటున్నారు. ఇదిలావుండగా హైదరాబాద్ రోడ్డు మార్గంలో కూడా రెండు ఎకరాల అసైన్డ్ భూమిని ఆక్రమించి నిర్మాణాలు కూడా చేపట్టారు.కొడంగల్ రోడ్డు మార్గంలో రైల్వే బ్రిడ్జి కింద కూడా పాత కుంటల్ కొందరు అనుమతులు లేకుండా ప్రభుత్వ భూమిని కబ్జా చేసి యథేచ్ఛగా నిర్మాణాలు చెప్పట్టారు.ఇలాంటివి చెప్పుకుంటూ పోతే తాండూరులో అంతులేనన్ని ఉన్నాయి.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత జిల్లాలోనే భూ కబ్జాలు పెచ్చు పెరిగిపోవడం అధికార యంత్రంగం వైఫల్యం చెందడం అధికార పార్టీ నేతల అండదండలు ఉండడంతో ప్రభుత్వానికి చెడు పేరు వస్తుందని పలువురు అంటున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు మేలుకొని తక్షణ చర్యలు చెప్పట్టలని పలువురు కోరుతున్నారు.

# జిల్లాలో గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష ప్రశాంతం

- పరీక్షకు 70.21 శాతం మంది హాజరు
- మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ


పరీక్షా నిర్వహణ పై వివరాలను అడిగి తెలుసు కుంటున్న కలెక్టర్ గౌతం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూన్ 09): మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) ద్వారా ఆదివారం జరిగిన గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షా ప్రశాంతంగా జరిగింది. ప్రిలిమినరీ పరీక్షకు 70.21శాతం మంది హాజరయ్యారు. జిల్లాలోని కూకట్ పల్లి ఎంఎన్ఆర్ డిగ్రీ అండ్ పీజీ ,ప్రతిభ కాలేజీలలో,మార్టిన్ హైస్కూల్ బాల నగర్ లో కొనసాగుతున్న గ్రూప్-1 పరీక్షా కేంద్రాలను మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ సందర్శించి పరీక్ష నిర్వహణ తీరుతెన్నులను నిశితంగా పరిశీలించారు.అభ్యర్థుల హాజరు, సిబ్బంది హాజరు గురించి కలెక్టర్ ఆరా తీశారు. నిబంధనలకు అనుగుణంగానే నిర్ణీత సమయంలో ప్రశ్న పత్రాలను తెరిచారా? లేదా? అన్నది నిర్ధారణ చేసుకున్నారు. బయో-మెట్రిక్ హాజరు సేకరణ కోసం ప్రత్యేకంగా నియమించిన ఇన్విజిలేటర్లను పిలిపించి, బయో-మెట్రిక్ సేకరణలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని ఆరా తీశారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీటి వసతి, ప్రాథమిక చికిత్స వసతులతో కూడిన ఏఎన్ఎం బృందాలు అందుబాటులో ఉన్నారా లేదా అని గమనించారు.అభ్యర్థుల హాల్ టికెట్లను ఆధార్ వంటి గుర్తింపు కార్డులతో సరిచూసుకున్న మీదటే, మెయిన్ ఎంట్రెన్స్ వద్ద ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా తనిఖీ చేసి లోనికి అనుమతించారు. ఎగ్జామ్ హాల్లోకి సెల్ ఫోన్లు, స్మార్ట్ వాచ్, ఇతర ఎలక్ట్రానిక్ ఉపకరణాలకు అనుమతి లేనందున అభ్యర్థులను మెటల్ డిటెక్టర్లలతో క్షుణ్ణంగా తనిఖీ చేశారు. కలెక్టర్ ఆయా పరీక్షా కేంద్రాల్లోని గదులను సందర్శిస్తూ అభ్యర్థులకు అందుబాటులో ఉంచిన సదుపాయాలను గమనించి ముఖ్య పర్యవేక్షకులకు పలు సూచనలు చేశారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్దేశించిన నిబంధనలను తు.చ తప్పకుండా అమలు చేస్తూ ప్రశాంత వాతావరణంలో సాఫీగా పరీక్ష జరిగేలా పకడ్బందీ పర్యవేక్షణ చేయాలన్నారు. పరీక్ష సమయం ముగిసేంత వరకు ఎవరూ బయటకు వెళ్లకుండా చూడాలన్నారు. కాగా, జిల్లాలో 70.21 శాతం మంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారని కలెక్టర్ తెలిపారు. మొత్తం 69,727 మంది అభ్యర్థులకు గాను 48,962 మంది పరీక్ష రాయగా, 20,765 మంది గైర్హాజరయ్యారని వివరించారు.ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పరీక్ష కొనసాగగా, పరీక్ష ముగిసిన అనంతరం అభ్యర్థుల ఓ.ఎం.ఆర్ షీట్లు, ఇతర మెటీరియల్ ను నిబంధనలకు అనుగుణంగా సీల్ వేసి, పోలీస్ ఎస్కార్ట్ నడుమ తిరిగి స్ట్రాంగ్ రూమ్ కు తరలించారు. ఈ ప్రక్రియను అదనపు విజయేందర్ రెడ్డి క్షేత్రస్థాయిలో ఉండి పర్యవేక్షించారు.అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి జిల్లాలోని ఒమేగా డిగ్రీ,మేఘా ఉమెన్స్ డిగ్రీ, జూనియర్ కాలేజీ,స్ఫూర్తి ఉమెన్స్ డిగ్రీ, శ్రీ మేధా డిగ్రీ, ఆరోరా పీజీ కాలేజీలలో నిర్వహిస్తున్న పలు పరీక్షా కేంద్రాలను సైతం తనిఖీ చేశారు. జిల్లా యంత్రాంగం ముందస్తుగానే విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేసిన నేపథ్యంలో ఎలాంటి లోటుపాట్లకు తావులేకుం డా ప్రశాంత వాతావరణం లో, సజావుగా గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షలు ముగిశాయి. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ ను అమలు చేస్తూ పటిష్ట మైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు.




# తాటిపై నుండి పడి గీతాకార్మికుడి మృతి

- సంఘటనాస్థలానికి చేరుకొని పోలీసు,ఎక్సైజ్ అధికారులతో మాట్లాడిన మండల కాంగ్రెస్ అధ్యక్షులు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూన్ 09): మాడ్గుల మండలం కొల్కులపల్లి గ్రామ శివారులో కల్లుగీతకు వెళ్ళి ప్రమాదవశాత్తు తాటిపై నుండి కిందపడి గీతాకార్మికుడు దుర్మరణం చెందిన సంఘటన ఆదివారం సాయంత్రం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కొల్కులపల్లి గ్రామానికి చెందిన ఉడుతల వెంకటయ్యగౌడ్ అనే గీతాకార్మికుడు రోజుమాదిరిగానే గ్రామశివారులో కల్లుగీతకు వెళ్ళగా ప్రమాదవశాత్తు తాటిచెట్టుపై నుండి కిందపడి అక్కడికక్కడే మృతిచెందినట్లు తెలిపారు. ఈ మేరకు విషయం తెలుసుకున్న మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకొని వెంకటయ్యగౌడ్ మృతిపట్ల దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ వెంటనే విషయాన్ని మాడ్గుల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ విష్ణువర్ధన్‌రెడ్డి, ఆమనగల్లు ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బద్యానాథ్ చౌహాన్‌లకు ఫోన్‌ద్వారా సమాచారం అందించారు. మృతుడికి భార్య పార్వతమ్మ, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు.గీతాకార్మికుడు ఉడుతల వెంకటయ్యగౌడ్ మృతి దురదృష్టకరమని, ఆయన కుటుంబీకులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి మృతుడి కుటుంబీకులకు భరోసాకల్పించారు. వెంకటయ్య గౌడ్ మృతివార్త తెలుసుకుని సంఘటనాస్థలానికి చేరుకున్నవారిలో బికెఆర్ వెంట యూత్ కాంగ్రెస్ కొల్కులపల్లి గ్రామాధ్యక్షులు మొగుతాల దేవేందర్‌గౌడ్, నాయకులు జెనిగెల దుర్గాప్రసాద్, స్థానిక నాయకులు, గ్రామస్థులు ఉన్నారు.

## వట్టినాగులపల్లి లోనీ గౌని చెరువులో మట్టి పోయడాన్ని ఆపాలి

### : కాంగ్రెస్ నాయకుడు అరుణ్ ముదిరాజ్



గండిపేట్ మేజర్ న్యూస్(జూన్ 09): నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని వట్టినాగులపల్లి గ్రామంలోని గమని చెరువును రోజురోజుకు మట్టిని నింపుతూ కబ్జాకు పాల్పడుతున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకుడు అరుణ్ ముదిరాజ్ అన్నారు. ఆదివారం చెరువులో మట్టిని పోస్తుండడం పట్ల ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రోజురోజుకు గౌని చెరువు కుచించుకుపోతుందని ఆయన అన్నారు. అయినా మండల రెవెన్యూ ఇరిగేషన్ మున్సిపల్ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. ఈ విషయంపై అధికారులకు అవగాహన ఉన్నప్పటికీ మౌనంగా ఉంటున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గౌనీ చెరువులో కాపాడాలని ఆయన కోరారు.

## సమస్యల పరిష్కారానికై కృషి చేస్తా...



బడంగ్పేట్ కార్పొరేషన్ మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి

బాలాపూర్ మేజర్ న్యూస్( జూన్ 09): 26వ డివిజన్లోని పలు కాలనీలో సమస్యలన్నీ దశలవారీగా పరిష్కరిస్తానని కార్పొరేషన్ మేయర్ హామీ ఇచ్చారు. మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 26వ డివిజన్ న్యూ తిరుమల నగర్ హనుమాన్ నగర్ కాలనీవాసుల తో కలిసి మహేశ్వరం నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి నివాసానికి విచ్చేసి కాలనీలోని డ్రైనేజీ రోడ్లు వీధిలైట్ల సమస్యలు ఉన్నాయని ఆదివారం తెలిపి వినతిపత్రాన్ని అందజేశారు. అందుకు మేయర్ సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలు కాలనీల అధ్యక్షులు కాలనీవాసులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రామోజీరావుకు జర్నలిస్టుల నివాళి

**మహబూబ్‌నగర్ టౌన్, మేజర్ న్యూస్ :** అక్షర యోధుడు, సుప్రసిద్ధ జర్నలిస్టు రామోజీరావు మృతిపట్ల సంతాపం తెలియజేస్తు మహబూబ్‌నగర్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ నాయకులు ఆదివారం జిల్లాకేంద్రంలో ఘనంగా నివాళి అర్పించారు. రామోజీ చిత్ర పటానికి పూలు చల్లి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా జర్నలిస్టు ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యాక్షులు డా॥ బండి విజయ్‌కుమార్ మాట్లాడుతూ జర్నలిజాన్ని క్షేత్రస్థాయి వరకు తీసికెల్లి అన్ని వర్గాల ప్రజల అభిమానం చూరగోన్న మహా మనిషి రామోజీరావు మరణం ప్రతిక రంగానికి తీరని లోటు అన్నారు. ఈ కార్యక్రమం జర్నలిస్టులు మోహీజ్, శ్రీనివాస్, సుకుమార్, దిలీప్‌కుమార్, సత్యప్రకాష్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



# స్వాతంత్ర్య సమరయోధురాలు మృతి



**ఐజ, మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మండల కేంద్రంలో సంత బజార్ వల్లూరు గాండ్ల నీలమ్మ ( స్వతంత్ర సమరయోధులు) కీర్తిశేషులు వల్లూరు గాండ్ల అంపయ్య గారి ధర్మపత్ని మాజీ కౌన్సిలర్ విజయ్ ప్రకాష్ జేజి అవ్వ 96 సంవత్సరాలు శనివారం మధ్యాహ్నం గం 2: 20 నిమిషాలకు అంత్యక్రియలు ఆదివారం 1:0 గంటకు అయిజ గ్రామంలో నిర్వహించినారు. ఇట్టి కార్యక్రమంలో కుటుంబ సభ్యులు బంధువులు రాజకియ నాయకులూ సంకాపురం రాముడు టిఆర్ఎస్ రామచంద్ర రెడ్డి జలగరి అశోక్ బిజెపి రంగు శ్రీధర్ కాంగ్రెస్ తదితర రాజకీయ నాయకులు లాయర్లు టీచర్లు వ్యాపారస్తులు రైతు కూలీలు పట్టణ ప్రజలు భారీ ఎత్తున హాజరై నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులకు సంఘీభావం తెలిపారు. అనంతరం అంతిమ యాత్రలో పాల్గొన్నారు.




రిషి విద్యా సంస్థలు, మహబూబ్‌నగర్
మెడికల్ కాలేజిలలో సీట్లు సాధించిన విద్యార్థులు 650
Vidvan Sarvathra Poojyathe RISHI EDUCATIONAL INSTITUTIONS
రిషి మెడికల్ & ఐఐటి అకాడమి
బాయమ్మతోట, మహబూబ్‌నగర్, ఫోన్: 9505270834, 9540958078, 9121721963
NEET-2024 ఫలితాలలో తెలంగాణ రాష్ట్రస్థాయిలో ఒకే క్యాంపస్ నుండి 165+ మెడికల్ సీట్లను సాధించి తల్లిదండ్రులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నాం.. డాక్టర్ కావాలన్న విద్యార్థుల కలలను నిజం చేశాం..
K. ANANYA HT NO. 240410206433 — 627
E.MOUNIKA HT NO. 240410529040 — 621
MD. SAFWAN SAAD HT NO. 240410375242 — 610
A.SANTHOSH KUMAR HT NO. 240410467242 — 600
వరుసగా 9 సం॥ల నుండి NEET ద్వారా సాధించిన MBBS సీట్లు
2016: 14, 2017: 18, 2018: 22, 2019: 30, 2020: 47, 2021: 93, 2022: 100, 2023: 109, 2024: 165+
డాక్టర్ అవ్వడమే లక్ష్యంగా పెట్టుకున్న ప్రతి ఒక్క విద్యార్థి కలను సాకారం చేస్తుంది రిషి... ఉత్తమ ర్యాంకులతో తల్లిదండ్రుల ఖుషి
599 PURENDHAR M, 593 MD UMAR, 588 SREEJA CHINNI, 581 VISHAL NAIK N, 576 SANIA BEGUM (GAFFAR), 572 SAI KEERTHANA M, 566 HARINATH REDDY T, 565 HARSHITHA REDDY P, 563 ZOHA FAZAL KHAN, 562 KARUNA SRI G, 562 ARNAV VASISTA K, 561 MD FAISAL MERAJ, 557 OORJA DAVEY, 556 VAISHNAVI A, 552 SINDHU PRIYADARSHINI T, 552 KANCHI GUPTA, 550 DANIYA NAZISH, 548 SREEJA K, 547 SYEDA TAHURA NAAZ, 545 HIMABINDHU T, 544 JMAIMA SHOUKAT, 543 AVATH UR RAHAMAN FOUZAN
542 KAUSER NAAJ, 541 GANESH T, 541 NIKITH R, 539 KRANTHI KIRAN REDDY B, 537 BRUHATHI G, 536 KRISHNA KANTH K, 535 SAI PRIYA B, 533 MD SOHAIL, 533 SHIWANI M, 532 PARIPURNA S, 531 MANJUNATH GOUD G, 529 JEEVAN SANDESH M, 529 SREEJA P, 529 NAMRATHA T, 529 YASHASHWI P, 526 HARIKA M, 526 SRAVYA SREE M, 525 SUMEDDHAA CHANDRAA G, 524 SAI SREESHMA G, 524 VINUTHNA G, 521 SNEHALATHA D, 519 PRASHANTHI
518 VINOOTHNA K, 517 YUKTHA S, 517 DINESH K, 516 GAYATHRI K, 515 AYESHA MEHWISH, 508 SHRAVAN SANDESH M, 503 HEMANTH KUMAR P, 503 AKHILA L, 502 NIKITHA REDDY E, 502 PREMALATHA A, 500 SHRAVANI P, 496 RAHUL SAI M, 494 VIKAS K, 494 MEGHANA R, 493 SRAVANTHI B, 493 ZUFISHAN NAAZ, 493 JYOTHIKA K, 489 SIRI D, 489 MANASWINI K, 489 LAKSHMI CHARANYA L, 488 DHARMA RAJ G, 488 YASHASWINI P
488 KEERTHI N, 487 SHAIK DILISHA MADIN, 487 TABIBA NAAZ, 486 HUMAIMA TASKEEN, 486 AKHILA G, 485 RUSHI TEJA GOUD N, 485 ANITHA B, 483 SOBIA ZAREEN, 483 SHETTY SIRI G, 482 AYESHA SUMAIYA, 479 KRISHNA K, 476 TEJASWINI G (ASHAPPA), 475 SABA SULTHANA, 475 KAUSHIK A, 471 ANKITHA REDDY B, 468 VARSHINI P, 468 LEMMU TEJA S, 468 MOHAMMED MUJAHEED, 467 NAVEEN D, 467 PAVITHRA REDDY K, 467 HAZEERA BANU, 467 SAMRA MAHREE
466 ANIL KUMAR YADAV B, 465 MANJULA S, 464 HARSHITHA Y, 462 AKSHITHA B, 461 PREETHI K, 459 NAVEEN K, 459 PRATHYSHA A, 459 POOJITHA B, 456 SRAVYA V, 456 SRAVAN KUMAR I, 455 AMRUTA DEWAR, 454 PALLAVI P, 454 AHMEDI BEGUM, 454 SINDHU K, 453 SAI VEEKSHITHA G, 453 MEGHANA N, 453 SHIVA SHANKAR I, 452 SRUJANA D, 451 AKHILA K, 450 RAHINI K
447 CHARITHA H 240410863820, 445 RANI G 240411748115, 444 SUMMAIYA ARSHEEN 240410179410, 444 POOJA M 240410381452, 443 KHANSA FATHIMA 240410173032, 443 SRAVANTHI G, 442 ABHINAYA B, 442 SATHVIKA J, 442 SREEVANI K, 441 SAI SUCHARITHA K, 440 SRUTHI M, 439 AAKIFA ANAM FATHIMA, 439 SHAILU SREE A, 436 SHEETAL JOSHI YADAV P, 436 SRAVANTHI G, 436 DHANUSRI D, 435 SAMEER, 435 SUBRAMANYAM G, 434 SRAVANI M, 434 SRUTHI B, 432 BHAGYALAKSHMI D
431 SWATHI U, 431 MEGHA K, 430 HARSHINI CH, 430 MOUNIKA A, 427 VISHNU VARDHAN K, 426 SREEJA P, 426 SOWMYA SREE S, 426 SRIVARSHA B, 425 DIVYA SRI N, 425 UDEEP KUMAR G, 425 SIDDIQA NOUSHEEN, 425 AKHILA R, 424 MUNAZZA TAUHEED, 423 GOUTHAM CHARY S, 423 ASHA DEVI K, 422 SWATHI V, 422 SANIYA BEGUM, 422 ZEBA ZAREEN, 421 AQSA SIRAJ
421 FARIHA SAREEN, 421 RUMAISA MAHEK, 420 SRUJANA P, 420 NAGAVENI K, 420 SPANDANA B, 419 ARSHIYA, 418 AISHWARYA S, 418 SRILAXMI K
మెడికల్ ప్రోగ్రామ్ ప్రత్యేకతలు
- నీట్ ర్యాంక్ ధ్యేయంగా నీట్ సూపర్ R-40 ప్రోగ్రామ్
- టాప్ ర్యాంకులు సాధింపజేసిన నిష్ణాతులైన ఫ్యాకల్టీచే శిక్షణ
- డాక్టర్ లక్ష్యాన్ని ఛేదించేలా రూపొందించిన అకాడమిక్ క్యాలెండర్
- కఠినమైన ఫిజిక్స్ కోసం స్పెషల్ ఫోకస్
- ఇంటర్‌తో పాటే సమాంతరంగా నీట్ శిక్షణ
- క్లాసులో బోధించే అధ్యాపకుల పర్యవేక్షణలో స్టడీ అవర్స్
ABOVE 600 MARKS 04
ABOVE 500 MARKS 59
ABOVE 450 MARKS 112
నీట్ లాంగ్‌టర్మ్ కోచింగ్ 3rd బ్యాచ్ ప్రారంభం 10-6-2024
ఐఐటి లాంగ్‌టర్మ్ కోచింగ్ ప్రారంభం 20-6-2024